నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల



పట్టణ కేంద్రంలో కనకదుర్గ దేవస్థానం డైరెక్టర్ లింగస్వామి నూతన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత తనకు నచ్చిన రంగాన్ని ఎంచుకొని జీవితంలో ఉన్నంత స్థాయికి ఎదగాలన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను రియల్ ఎస్టేట్ యాజమాన్యం శాలువాతో ఘనంగా సత్కరించారు.

12 నుంచి 15 వరకు సమ్మక్క సారక్క జాతర

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 12 నుంచి 15 వరకు చిన మేడారంగా పిలువబడే నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నాగార్జున సాగర్ హైదరాబాద్ జాతీయ రహదారి చలకుర్తి గ్రామం పొట్టి చెలిమ క్రాస్ రోడ్డు వద్ద వెలసిన సమ్మక్క సారక్క జాతర అంగ రంగ వైభవంగా జరుగుతుందని ఆలయ అధ్యక్షులు,ధర్మ కర్త గుంజ అంజమ్మ,కార్యదర్శి నాగపురి లక్ష్మి రామస్వామీ, శుక్రవారం తెలిపారు.మన నాగార్జున సాగర్ కృష్ణానది ఒడ్డున సమ్మక్క- సారక్క దేవతామూర్తుల జాతర జరుగుచున్నదని ఈ నెల 12 న సమక్క-సారలమ్మ దేవస్థానం వద్ద అన్నదానం జరుతుందని అన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎంఎల్ఏ జయవీర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.కావున ముఖ్యనాయకులు, దాతలు, పెద్దలు,చిన్నలు, యూత్ నాయకులు భక్తజనులందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్ల ఆశీస్సులను పొంది, జాతరను జయప్రదము చేయగలరని కోరారు.

చలో ఇందిరాపార్కుకు తరలిన ప్రజా సంఘాల నాయకులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు జరిగిన అన్యాయంను నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన చలో ఇందిరా పార్కు కు మిర్యాలగూడ నుంచి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చలో ఇందిరాపార్కు వాహనాలను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవత్ రవి నాయక్ మాట్లాడుతూ కేంద్రం కావాలని బడ్జెట్లో తెలంగాణ కు అన్యాయం చేసిందని విమర్శించారు. రైతులకు, నిరుద్యోగులకు, కార్మికులకు, మహిళలకు, వ్యవసాయ కార్మికులకు, పేదలకు బడ్జెట్ లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని ,పంటలకు మద్దతు ధర చట్టం విషయంలో కేంద్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే కేంద్ర బడ్జెట్లో తెలంగాణ కు అన్ని రంగాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశవ్యాప్తంగా గా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రజా సంఘాల నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్,చౌగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి,తిరుపతి రామ్మూర్తి, పల్లా బిక్షం, కోడి రెక్క మల్లయ్య, అరుణ, దేశిరం నాయక్, వాడపల్లి రమేష్, ఊర్మిల, గోవర్ధనా, కరిమున్నిసా, శ్రీనివాస్, రామకృష్ణ, ఉన్నం వెంకటేశ్వర్లు, చౌగాని వెంకన్న, నాగేశ్వర్ రావు, శ్రీను నాయక్, వీరన్న పాల్గొన్నారు.

ముగిసిన నామినేషన్ల ఘట్టం

- చివరి రోజు 18 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లను దాఖలు
- ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి23 మంది అభ్యర్థులు 50 సెట్ల నామినేషన్లు దాఖలు
- ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఇలా త్రిపాఠి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ -ఖమ్మం -నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా ఈనెల 3 నుంచి 10 వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియ సోమవారం ముగిసింది. నామినేషన్లలో మొత్తం23 మంది అభ్యర్థులు(50 సెట్ల నామినేషన్లు దాఖలు చేసినట్టు ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి , కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లలో భాగంగా చివరి రోజు సోమవారం 18 మంది అభ్యర్థులు 27 సెట్ల నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి పేర్కొన్నారు. సోమవారం నామినేషన్లు దాఖలు చేసిన వారిలో బీజేపీ తరపున పులి సరోత్తమ్ రెడ్డి 2 సెట్ల నామినేషన్ దాఖలు చేశారని, లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి పార్టీ తరపున 2 సెట్లు నామినేషన్లు దాఖలు చేశారనితెలిపారు. ప్రజా ఏక్తా పార్టీ తరపున బండారు నాగరాజు 1 సెట్ నామినేషన్ దాఖలు చేశారని వెల్లడించారు. దామెర బాబురావు, ఏలే చంద్రమోహన్, పింగిలి శ్రీ పాల్, ఎస్. సుందర్రాజు, పూల రవీందర్, డాక్టర్ కొల్లిపాక వెంకటస్వామి, తలకోల పురుషోత్తం రెడ్డి లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కొక్కరు 2 సెట్ల నామినేషన్లు దాఖలు చేయగా, కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, తాటికొండ వెంకట రాజయ్య, పన్నాల గోపాల్ రెడ్డి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జెట్టి శంకర్ ,బండారు నాగరాజు, గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్లు స్వతంత్ర అభ్యర్థులుగా ఒక్కో నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు.

సెయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ అమోఘం

- ఇంటర్నేషనల్ ఒలింపియాడ్లో మెరిసిన విద్యార్థులు



నవతెలంగాణ-పెద్దవూర

కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించ వచ్చు అనుటకు ఉదాహరణే సేయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ. పెద్దవూర మండలం వెల్మగూడెం సెయింట్ థామస్ పాఠశాల విద్యార్థులు ఈ నెల 8న హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ జనరల్ నాలెడ్జ్ ఒలంపియాడ్‌లో పాల్గొని అసాధ్యం అనుకున్న జోనల్ మెడల్ తో పాటుగా వివిధ ర్యాంకులు సాధించారు. ఈసందర్బంగా సోమవారం మండలంలోని సేయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో జరిగిన విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో గోల్డ్ మెడల్స్ , సర్టిఫికెట్స్ సాధించిన విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో సర్టిఫికెట్స్ మెడల్స్ ఇచ్చి ఘన సన్మానం చేశారు. ఈసందర్బంగా పాఠశాల ప్రిన్సిపాల్ మార్టిన్ మాథ్యూ మాట్లాడుతూ ఫస్ట్ అటెంప్ట్ లోనే జోనల్ ర్యాంకుతో పాటు ఇతర ర్యాంకులు సాధించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రియాంక, జిస్మి, శ్రీనయ్య,పద్మావతి, జాన్సిరీణు, వరలక్ష్మి, సంగీత, పద్మ, శ్రీలత రెడ్డి, ధనలక్ష్మి, శుభశ్రీ, ఆశ, రాజశ్రీ, స్వాతి, హిప్సిబా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు
సొంత భవనాన్ని నిర్మించాలి

- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వ జూనియర్ కళాశాలకు సొంతభవనాన్ని నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ అన్నారు. ఆ సంఘం మండల మహాసభ సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మార్పు రావాలి కాంగ్రెస్ కావాలి అని ఎలక్షన్ల ముందు ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి సర్కార్ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారన్నారు. రాష్ట్రంలో మద్యంశాఖ మంత్రి ఉన్నాడు గాని విద్యాశాఖకు మంత్రి లేడన్నారు. విద్యారంగా సమస్యలపై భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకొని పోరాటాలు నిర్వహిస్తామనాన్రు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన కనీస సౌకర్యాలు కల్పించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు నూతన భవనం కేటాయించాలని బస్సులు సకాలంలో నడిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ డివిజన్ కార్యదర్శి ముసుగు రవీందర్, తనుష్, రిత్విక్, సిద్ధు, రాఘవేంద్ర, జీవన్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ -ఏ గ్రూప్ నుండి అభివృద్ధి చెందిన కులాలను తొలగించండి

నవతెలంగాణ-నకిరేకల్

ఎస్సీ-ఏ గ్రూప్‌లో చేర్చబడిన అభివృద్ధి చెందిన కులాలను వెంటనే తొలగించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకులు పర్వతం ఆంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 4న శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి ఆమోదించడం సంతోషకరమన్నారు.ఎస్సీ-ఏ గ్రూప్ లో అత్యంత వెనకబడిన కులాలతో పాటు, అభివృద్ధి చెందిన మాల ఉప కులాలను చేర్చడం చాలా దారుణమన్నారు. గ్రూప్ 1,2 నియామకాలలో ఎస్సీ వర్గీకరణ అమలుచేసి ఫలితాలు ప్రకటించాలన్నారు. రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్లలో రోస్టర్ విధానాన్ని మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు చెలిమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి, బాణాల వెంకన్న,కడమంచి వెంకటయ్య, నిడిగొండ రామచంద్రు, వానరాశి నారాయణ, వానరాశి వెంకన్న, వానరాశి బొందయ్య, వేముల బుచ్చయ్య వేముల అంజనేయులు, వేముల యాదగిరి, కళ్లెం యాదగిరి పాల్గొన్నారు.

సరంపేటకు ఎంపీటీసీ స్థానంపై హర్షం

నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలోని సరంపేట గ్రామాన్ని నూతన ఎంపీటీసీ స్థానంగా ఏర్పాటు చేయడంపై సరంపేట గ్రామానికి చెందిన యువ నాయకులు జిల్లా నగేష్ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం స్థానికంగా ఆయన మాట్లాడారు.సరంపేట ఎంపీటీసీ స్థానానికి సమీప గ్రామాలైన మేటి చందాపురం,కొట్టాల గ్రామాలను కలపడంతో గ్రామ అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన సరంపేట ఎంపీటీసీ స్థానం ఏర్పాటుకు సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,మండల నాయకులకు, గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు.

అధిక వడ్డీకి ఆశపడి మోసపోవద్దు

- ఎస్పీ శరత్ చంద్ర పవార్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అధిక వడ్డీ ఆశ, సులువుగా లోన్లు ఇప్పిస్తామంటూ, చైన్ సిస్టం ద్వారా అధికంగా డబ్బు సంపాదించ వచ్చు అంటూ చెప్పేవాటికి ఆశపడి సైబర్ నేరగాళ్ల బారిన పడి మోసపోవద్దని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డేలో 45 అర్జీలు వచ్చాయి. ఫిర్యాదులు, సైబర్ నేస్తం కార్యక్రమం ద్వారా మోసపోయిన బాధితుల సమస్యలను ఎస్పీ పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 45 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ లో ఎక్కువగా భూ సమస్యలు, ఫైనాన్స్ సమస్యలు, భార్యాభర్తల మధ్య సమస్యలు రాగ బాధితుల ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అలాగే డయల్ యువర్ సైబర్ నేస్తంకి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపాయిన 9 మంది బాధితులు ఫిర్యాదు చేశారు. వీరిలో ఒక బాధితుడు అధిక వడ్డీ ఆశకు ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లో కొంత డబ్బు పెట్టుబడి పెట్టగా, ఇతనికి కొంత డబ్బు ఇచ్చి ఆశ చూపించారని, తద్వారా ఇంకా కొంత ఎక్కువ డబ్బు పెట్టుబడి పెట్టగా వాటిని తిరిగి ఇవ్వకుండా మోసపోయానని ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అమెజన్ పే ద్వారా అతనికి తెలియకుండా క్రెడిట్ కార్డులో ద్వారా ఐఫోన్ కొన్నట్లు డబ్బులు పోయాయని ఫిర్యాదు వచ్చిందన్నారు. బజాజ్ ఫైనాన్స్ అంటూ ఫోన్ కాల్ చేసి 2 లక్షలు లోన్ ఆఫర్ ఉంది అంటూ ముందుగా కొంత డబ్బులు చెల్లించాలని చెప్పగా బాధితుడు డబ్బులు పంపగా ఎలాంటి లోన్ ఇవ్వకుండా మోసపోయానని ఒక బాధితుడు, ఇన్‌స్టాగ్రామ్ ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసి చేడుగా ప్రచారం చేస్తున్నారని ఒక ఫిర్యాదు, చైన్ సిస్టమ్ ద్వారా ముందుగా కొంత అమౌంట్ కట్టించుకుని మిగతా వారిని జాయిన్ చేయించాలని, వాళ్ళు జాయిన్ అయ్యాక ఎవ్వరికీ ఎలాంటి అమౌంట్ ఇవ్వకుండా మోసం చేశారని వివిధ రకాలుగా బాధితులు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. ఎవరైనా బాధితులు సైబర్ మోసాలకు గురి అయితే వెంటనే 1930 గాని, https://www.cybercrime. gov.in గాని సమాచారం అందించాలని కోరారు.ప్రతి సోమవారం 11గంటల నుండి 2 గంటల వరకు సైబర్ బాధితుల కొరకు డయల్ యువర్ సైబర్ నేస్తం అనే కార్యక్రమం ఉంటుందని మీ సమస్యలు తెలుసుకొనుటకు ఫోన్ నెంబర్ 8712658079 కాల్ చేయాలని తెలిపారు.

లావుడ్య లక్ష్మిని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-డిండి



డిండి మండలం ఖానాపురం జేత్యతండా గ్రామానికి చెందిన లావుడ్య పత్య భార్య లక్ష్మీ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని పైనీర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని సోమవారం పైనీర్ ఆసుపత్రికి చేరుకొని లావుడ్య లక్ష్మీ ని ఎమ్మెల్యే బాలునాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొన్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్య అధికారులకు సూచించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు, మాజి సర్పంచ్ తిప్పర్తి విజేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జయంత్ ఉన్నారు.

పలువురు కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని ఆర్లగడ్డ గూడెం గ్రామానికి చెందిన పిడుగు ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా చందంపల్లి గ్రామానికి చెందిన పాలడుగు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

11 నుంచి తిరుమల నాథస్వామి జాతర

మూడు రోజుల పాటు ఎడ్ల పందాలు

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర, తిరుమల గిరి సాగర్ మండలాల పరిధిలోని బోనూతల (కోనేటిపురం)హాలియా నుండి సాగర్ వెళ్ళే మార్గంలో కుంకుడుచెట్టుతండ గ్రామం తూర్పువైపున తిరుమల కొండపై వెలసిన తిరుమలనాథ స్వామి జాతర ఈ 11 నుంచి వైభవంగా జరుగనుంది. ఆలయ చైర్మెన్ కల్లూరీ వెంకటేశ్వర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 11 న ఉదయం 6 గంటలకు 108 కలశములచే పద్మావతి సమేత తిరుమలనాథస్వామి వారికి అభిషేకం జరుగనుంది. ఈ ఉత్సవాలకు మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి,నల్గొండ పార్లమెంట్ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి,ఎంఎల్ ఏ కుందూరు జయవీర్ రెడ్డి,మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ,తదితరులు హాజరుకానున్నారు. మూడు రోజులపాటు ఎండ్ల పందాలు నిర్వహించనున్నారు.

ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించాలని వినతి

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పులిచెర్ల గ్రామపంచాయతీని జరగబోయే పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థి స్థానానికి ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించాలని సోమవారం మాజీ ఎంపీటీసీ బుడిగాపాక లక్ష్మయ్య మండల తహసీల్దార్ సరోజ పావనికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్బంగా మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఏర్పడిన నుండి ఇప్పటివరకు ఎస్సీ సామాజిక వర్గానికి ఒక్క సారి కూడా సర్పంచి స్థానానికి అవకాశం కల్పించలేదని అన్నారు. ఈసారైనా ఎస్సీ సామాజిగవర్గానికి సర్పంచిగా అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వార్డ్ మెంబర్ బుడిగపాక సత్యనారాయణ, మాజీ వార్డ్ మెంబర్ జిల్లా కొండల్, బొల్లంపల్లి వెంకన్న, బుడిగపాక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- ఏవో పురుషోత్తం



నవతెలంగాణ-కేతపల్లి

ప్రస్తుత యాసంగి వరి చేలలో సస్యరక్షణ చరలు చేపట్టాలని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం చెప్పారు. సోమవారం మండల పరిధిలోని కొప్పోలు ,తుంగతుర్తి గ్రామములలో ప్రస్తుత యాసంగిలో సాగుచేస్తున్న వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కొన్ని వరి పొలాలు ముందస్తుగా పొట్టకు వచ్చాయన్నారు. ముఖ్యంగా యాసంగిలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 20 వరకు నారు పోయటానికి అనుకాలం ఈ సమయం కన్నా ముందుగా నారు పోయటం వల్ల పిలక దశలో అధిక చలి తీవ్రత వలన పైరు సరిగా ఎదగక తల్లికర్ర ముందుగా ఈనటం జరుగుతుందని చెప్పారు. రైతులు చివరగా దమ్ము చేసినపుడు డీఏపి వేసిన తర్వాత యూరియా వేయక పోవటం వల్ల పొలాల్లో నిక్షిప్తమై ఉన్న భాశ్వరం నిల్వలు ఎక్కువగా ఉండటం వలన కూడా తల్లికర్ర ముందుగా ఈనడం జరుగుతుందని చెప్పారు.దీనకీ నివారణ చర్యలు. తల్లికర్ర ఈనడం గమనించినట్లయితే బూస్టర్ డోస్‌గా ఎకరానికి 30-35 కిలోల యూరియాని వెంటనే వేసుకోవాలి. ఒకవేళ రైతులు రెండో దఫా యూరియా ఇప్పటివరకు వేయనట్లయితే వెంటనే రెండవ, మూడవ ధఫా యూరియాతో కలిపి చేసుకోవాలి అని తెలిపారు.అలాగే నాటిన పొలంలో జింక్ లోపం ఉన్నట్లయితే వెంటనే రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ లీటర్ నీటిలో కలిపి పది రోజుల్లో రెండుమార్లు పిచికారీ చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు వల్లపు మల్లయ్య, అలకుంట్ల బుచ్చయ్య, సోమయ్య పాల్గొన్నారు.

క్రీడలు ఎంతగానో ఉపయోగపడ్తాయి

నవతెలంగాణ-చండూరు



శారీరక దృఢత్వాన్ని, మానసికోల్లాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతగానో ఉపయోగ పడతాయని స్థానిక ఎస్సై నర్సింగు వెంకన్న అన్నారు. నల్గొండ జిల్లా పోలీసు శాఖ వారి ఆద్వర్యంలో మిషన్ పరివర్తన్ -యువతేజం కార్యక్రమంలో బాగంగా ఇటీవల స్థానిక డాంబోస్కో కళాశాల మైదానంలో జరుగుతున్న కబడ్డీ పోటీల్లో మండల స్థాయి కబడ్డీ పోటీలో మొదటి బహుమతి-చండూర్ టౌన్, ద్వితీయ బహుమతి - ఇడికుడ, తృతీయ బహుమతి-కస్తాల గ్రామనికి చెందిన టీమ్‌లు కైవసం చేసుకున్నాయి. ఈ సందర్బంగా ఎస్సై మాట్లాడుతూ యువత విద్యతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల పట్టణ కేంద్రంలో సోమవారం భవాని కుమ్మరి సంఘం భవనం వద్ద క్యాలెండర్ ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తాడూరి చంద్రం, జిల్లా ఉపాధ్యక్షులు కంభంపాటి సతీష్, ఆరూరి సత్తయ్య, కంభంపాటి నరసింహ, ఆరూరి శ్రీనివాస్, కొలను చెల్మి శంకరయ్య ఆరూరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కమిటి ఆద్వర్యంలో తయారు చేయబడిన బంజారా ఉద్యోగుల సంఘం డైరీ క్యాలెండర్ ను సోమవారం నల్గొండ జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్ర పవార్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ బంజారా సంస్కృతి, సంప్రాదయాలు ప్రతిభించేలా వాటిని రూపొందించారని చెప్పారు.డైరీ, క్యాలెండర్ కేవలం బంజరాలకే కాకుండా అన్ని వర్గాలకు ఉపయోగపడేలా తయారు చేశారని చెప్పారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోధ్ దశరథ్ నాయక్, మాత్రు నాయక్,శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బత్తుల జ్ఞానేశ్వర్ మృతి బాధాకరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణానికి చెందిన బత్తుల కృష్ణయ్య సాలమల్ల కుమారుడు జ్ఞానేశ్వర్ మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్‌నాయక్ అన్నారు. వారం రోజుల క్రితం ఇంజనీరింగ్ చదువుతున్న జ్ఞానేశ్వర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఆయన సోమవారం పట్టణంలోని జ్ఞానేశ్వర్ నివాసం నందు తల్లిదండ్రులను పరామర్శించారు. జ్ఞానేశ్వర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో జ్ఞానేశ్వర్ మృతి చెందడం ఎంతో బాధాకరమని తల్లిదండ్రులకు తీరని లోటన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు కేసాని లింగారెడ్డి, ఆర్.తులసిరామ్‌నాయక్ ,సత్యం, జోహార్ లాల్, వెంకటయ్య, వెంకటేష్, శ్రీను ఉన్నారు.

పట్టపగలే విరజిమ్ముతున్న వెలుగులు

నవతెలంగాణ- నకిరేకల్



మండలంలోని మంగళపల్లి గ్రామంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న తీరు సోమవారం నవ తెలంగాణ కంటపడింది. గ్రామానికి వెళ్లే మెయిన్ రోడ్డు వెంబడి ఉన్న ఇరువైపులా స్తంభాలకు దీపాలు వెలుగుతున్న పట్టించుకునే వారే కరువయ్యారు.

నెల్లుట్ల వెంకటేశ్వరరావుకు నంది అవార్డు పురస్కారం

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రానికి చెందిన నెల్లుట్ల వెంకటేశ్వరరావుకు నంది అవార్డు పురస్కారం లభించింది. సోమవారం హైదరాబాద్ త్యాగరాజ గానసభ ఆడిటోరియంలో తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ చైర్మన్ డా. యువి.రత్నం, జాతీయ కన్వీనర్ డా.ధనాశి ఉషారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పురస్కరాల కార్యక్రమంలో హైకోర్టు రిటైర్డ్ జడ్జీ జగదీశ్వర్ రావు చేతుల మీదుగా ఆయన జాతీయ నంది అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మద్ది శెట్టి స్యామేలు, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ చెన్నయ్య, పాడుతా తీయగా ఫేమ్ రాజబాబు ,ప్రొఫెసర్ మాలకొండయ్య ,డా.రవి కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ-కోదాడటౌన్



వరంగల్ జిల్లా నర్సంపేటలో జరిగిన తొమ్మిదవ జాతీయ ఇన్విటేషన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో కోదాడలోని శ్రీమన్నారాయణ కాలనీకి చెందిన కోపో ఖాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించినట్లు కోచ్ మాధవి లత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ రచ్చ శ్రీనిబాబు బహుమతులు అందజేశారని తెలిపారు. కాగా విజేతల్లో అండర్ సెవెన్‌లో తుహీన గోల్డ్ మెడల్, అండర్ 8లో శాన్విత గోల్డ్ మెడల్, అండర్ 10లో ఆరాధ్య గోల్డ్ మెడల్, అండర్ 13లో తెర్థ గోల్డ్ మెడల్, బాలుర విభాగంలో అండర్ 9లో నాగరుద్ధ గోల్డ్ మెడల్, అండర్ 6లో మీరా సిల్వర్ మెడల్, అండర్ 9లో శ్రీయాన్ సిల్వర్ మెడల్, అండర్ 15లో సింధ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు.

పైలెట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తాడువాయి గ్రామాన్ని ప్రభుత్వం పైలెట్ గ్రామంగా ఎంపిక చేసింది. దీంతో ఆ గ్రామంలో నాలుగు పథకాలకు లబ్ది దారులను గుర్తించింది. ఇందులో ఇందిరమ్మ ఇండ్లకు లబ్దిదారులకు ఉండాల్సిన అర్హతలను సేకరించారు. కుటుంబం దారిద్ర్యరేఖకు దిగువగా వున్న వారిని పరిగణనలోకి తీసుకున్నారు. లబ్దిదారుడు సొంతస్థలం లేక ప్రభుత్వం ఇచ్చిన స్థలమైనా వుండాలి. లబ్దిదారుడు సొంత గ్రామంలో కాని లేదా అర్బన్ ఏరియాలోకాని తప్పకుండా నివాసం వుండాలనే నిబంధన పెట్టారు. పూరి గుడిసేలో కాని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న నివాసంలో వుండాలని తెలపుతున్నారు. అద్దె ఇంటిలో ఒంటరి మహిళలు, వితంతువులు ఈ పథకానికి అర్హులుగా గుర్తిస్తున్నారు. ఈ మేరకే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. గ్రామంలో లబ్ది దారులను ఎంపిక చేశారు. ఈ జాబితా ఆధారంగానే ఇండ్ల గ్రౌండింగ్ కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంటిని ఎలా నిర్మించుకోవాలో లబ్దిదారులకు సూచిస్తున్నారు. సర్వే సమయంలో చూపిన సొంత స్థలంలోనే లబ్ధిదారుడు ముగ్గు పోసుకోవాల్సి ఉంటుంది. మరోచోట కట్టుకుంటామంటే కుదరదరు. మంజూరైన ఇంటిని రద్దు చేసే అవకాశం కూడా వుందంటున్నారు. ముందుగా ముగ్గు పోసిన తర్వాత



గ్రామ కార్యదర్శికి, వార్డు ఆఫీసర్‌కు సమాచారం ఇవ్వాలి. క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. నిర్మాణ స్థలాన్ని జియో ట్యాగింగ్ చేస్తారు. కనీసం 400 చదరపు అడుగులు కంటే తక్కువ కాకుండా ఇంటిని నిర్మించుకోవాల్సి ఉంటుంది. ముగ్గు పోసే సమయంలో ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆర్థిక సహాయం అందదని తెలుపుతున్నారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం 5లక్షల రూపాయలు విడతల వారీగా మంజూరు చేస్తుంది. పునాది పూర్తయిన తర్వాతే మొదటి విడతలో ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుడి ఖాతాలో జమ చేస్తారు. తిరిగి మరో లక్ష రెండవ సారి పైకప్పు స్థాయి వరకు ఇటుక కట్టుబడి పూర్తి చేసిన అనంతరం చెల్లిస్తారు. మూడవసారి ఇచ్చే 2 లక్షలు పైకప్పు(ఆర్‌సి) తర్వాత జమ అవుతుంది. చివరిగా ఇచ్చే లక్ష రూపాయలు ప్లాస్టింగ్, ఫ్లోరింగ్, రంగులు పనులు పూర్తి చేసేందుకు ఇవ్వనున్నారు. ఇంటి నిర్మాణానికి సంబందించి రెండు నమూనాలను రూపొందించారు. ఈ పద్ధతుల్లో నిర్మాణం చేపడితే 5 లక్షలకు ఇల్లు పూర్తవుతుందని అధికారులు తెలుపుతున్నారు. యిందు కోసం ఆయా గ్రామాల్లో ఇండ్లను నిర్మించుకునేందుకు లబ్ధిదారుల అవగాహన కోసం మండల తహసీల్దారు కార్యాలయంలో మోడల్ హౌజ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెల్సింది. వాస్తవంగా ఈ మోడల్ గృహం ఎంపిడిఓ కార్యాలయంలో నిర్మాణం చేయవల్సి వుండగా కొన్ని కారణాలతో ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నట్లు సమాచారం.

నిబంధనలు పాటించాలి: ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్



ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలను తప్పక పాటించాలని ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన నమూనాల్లో నిర్మాణం చేపడితే రూ.5 లక్షలతో ఇల్లు పూర్తవుతుందని తెలిపారు. అర్హత లేని వారిని జాబితా నుంచి తొలగిస్తామని చెప్పారు.

వరినాటు ముందు వేయడంతోనే ఈనుతోంది



- కంపాసాగర్ శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-మునగాల

ముందు వరినాటు వేయటం వలనే వరి పంటలు తొందగా ఈనుతున్నాయని కంపాసాగర్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీధర్, సంధ్యారాణి అన్నారు. సోమవారం మండల పరధిలోని తాడువాయి వెంకట్రామాపురం గ్రామాలలో త్వరగా ఈనుతున్న పంట పొలాలను కోదాడ ఎడిఎ యల్లయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ము దరిన నారు నాటు వేయటం కూ డా ఒక కారణమన్నారు. అడుగు మందుతో పాటు సరిపడ యూ రియా వేయకపోవడం వలన భూ మిలో పాస్పరస్ నిలువలు ఎక్కు వగా ఉండటం వల్ల కూడా ఇలా జరుగుతుందన్నారు.ఇంకా చౌడు భూములు.యాసంగి లో చలి తీవ్రత, నీటి ఎద్దడి, జింక్ పోషకాల లోపం వాతావరణంలో మార్పుల వలన కూడా వరిపొలం ఈనేందుకు కారణనమవుతుందన్నారు. కొన్ని స్వల్పకాలిక రకాలలో ఫోటో సెన్సిటివిటీ వలన యాసంగిలో ఈ విధంగా జరుగే అవకాశం వుందన్నారు. నివారణ కు రెండు ధఫా లుగా యూరియా, ఫోటాష్ ముడి జింక్ చలామిన్ చల్లుకోవాలన్నా రు.ఈ కార్యక్రమంలో ఎఓ రాజు రైతులు పాల్గొన్నారు.

సమాజం హితం కోరే వారు బ్రాహ్మణులు

- బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు చకిలం రాజేశ్వర రావు

నవతెలంగాణ-సూర్యాపేట



బ్రాహ్మణులు ఎప్పుడైనా సమాజహితం కోరుకుంటారని, అందుకనే సర్వేజనా స్సుఖినోభవంతు అని బ్రాహ్మణులు మాత్రమే అంటారని బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షుడు చకిలం రాజేశ్వరరావు అన్నారు. పురోహిత సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక బ్రాహ్మణ కళ్యాణ మండపంలో విశ్వావసు నామ తెలుగు సంవత్సర పంచాంగాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బ్రాహ్మణులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని అన్నారు. సమాజానికి దిశానిర్దేశం చేసే బ్రాహ్మణులు తమ గౌరవం పెంపొందించే దిశగా అడుగులు వేయాలని కోరారు. పంచాగం అనుసరించి ముహూర్తాలు పెట్టాలని, తద్వారా యజమానుల విశ్వాసం చూరగొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకు డా.ఆదుర్తి రమేష్ చంద్ర, కట్టెకోల పూర్ణచందర్ రావు, యల్లంభట్ల కృష్ణ మూర్తి, టేకులపల్లి శ్రీనివాస రావు, మంత్రమూర్తి శంకర మూర్తి, శ్రీరామకవచం నాగయ్య శాస్త్రి, బంధకవి కృష్ణ మోహన్, యల్లంభట్ల రమేష్ శర్మ, పులి హరి ప్రసాద్ శర్మ, మంత్రమూర్తి లక్ష్మణ శర్మ తేరాల కిషోర్ శర్మ, పల్లాపోలు వెంకటాచార్యులు, రామచంద్ర మూర్తి, అన్నావర్జ్యుల నర్సింహమూర్తి పాల్గొన్నారు.

శివరాత్రి వేడుకలకు అధికారులు సమిష్టిగా పనిచేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు నిర్వహించే సోమప్ప సోమేశ్వర క్షేత్రం వద్ద నిర్వహించే వేడుకలను విజయవంతం చేయాలని, ఇందుకోసం అధికారులంతా సమిష్టిగా పనిచేయాలని నేరేడుచర్ల తహసీల్దార్ సురగి సైదులు కోరారు. మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ పరిధిలో గల చారిత్రాత్మక సోమప్ప సోమేశ్వర దేవాలయం వద్ద ఈనెల 26 నుండి జరిగే మహాశివరాత్రి ఉత్సవాల విజయవంత కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా సాఫీగా దర్శనం జరిగే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. 20 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి నిరంతరంగా ఆలయ పరిసర ప్రాంతంలో పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటామని ఎంపీవో హరి సింగ్ తెలిపారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్య సిబ్బందితో భక్తులకు ఆరోగ్య సమస్యలు ఎదురవకుండా చర్యలు చేపడతామని పెంచికల్ దిన్నె ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సౌమ్య తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరిపడ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తామని హెడ్ కానిస్టేబుల్ మురళి చారి తెలిపారు. సమావేశంలో ఎండిఓ సోమ సుందర్ రెడ్డి, సోమప్ప ఆలయ కమిటీ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ మౌనిక, ట్రాన్స్ కో ఎఇ పందిరి శ్రీనివాస్, దేవాదాయ శాఖ ఈవో మృత్యుంజయ శాస్త్రి, ఆలయ పూజారి ఇరువంటి శ్రీనివాసశాస్త్రి, తహసిల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ చంద్రమ్మ, సోమారం, బూర్గుల తండా కార్యదర్శులు సిహెచ్ రమేష్, స్వరూప పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారులు తమ తీరును మార్చుకోవాలి



నవతెలంగాణ-హుజూర్‌నగర్

మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులు తమ ఇష్టానుసారంగా ఎవరికి వారే తమకు నచ్చినట్లు విధులు నిర్వహించకుండా మునిసిపాలిటీ నియమ నిబంధన ప్రకారం ప్రజలకు ఇబ్బంది కలగకుండా తమ విధులను బాధ్యతలను నిర్వహించాలని నాలుగో వార్డు ప్రజలు కోరారు. నాలుగో వార్డులో ఒక ప్రభుత్వ ఉద్యోగి 14 సంవత్సరాలుగా నీటి పన్ను చెల్లించకపోవడంతో ఆ వార్డుకు మొత్తం నీటి సరఫరాను గత పది రోజుల నుండి మున్సిపాలిటీ అధికారులు నిలిపివేశారు. ఒక్కరు నీటి పన్ను చెల్లించకుంటే ఆ ఒక్కరికి మాత్రమే ఆ ఇంటికి మాత్రమే నీటిని నిలిపివేయాల్సి ఉండగా వార్డులో మొత్తం నీటి సరఫరా నిలిపివేయడం ఎంత వరకు న్యాయం అని అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు నాలుగో వార్డ్‌లో వెంటనే నేటి సరఫరా పునరుద్ధరించాలని బిల్లులు కట్టని వారికి మాత్రమే నీటి సరఫరాను నిలిపివేయాలన్నారు.

యానాల చంద్రారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-నాగారం

మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామ స్టేజీ వద్ద నేడు జరిగే యానాల చంద్రారెడ్డి వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ డివిజన్ కార్యదర్శి సంపెట కాశయ్య కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ యానాల చంద్రారెడ్డి వర్ధంతి సభకు కార్యకర్తలు, పార్టీ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆయనతో పాటు సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ నాయకులు తదితరులు ఉన్నారు.



సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిని కలిసిన వ్యకాస నాయకులు

నవతెలంగాణ-సూర్యాపేట

ఇటీవల జరిగిన సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలో రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నికైన సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లోని మాకినేని పున్నయ్య భవన్‌లో కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ జంపాల స్వరాజ్యం, వ్యవసాయ కార్మిక సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు పాల్గొన్నారు.

ఆరోగ్య కరమైన తాజా పానీయాలను అందించాలి

- మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



పట్టణ ప్రజలకు ఆరోగ్య కరమైన, తాజా పానీయాలను అందించాలని మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం స్థానిక 44వ వార్డు ఎంజి రోడ్‌లో ఐసిఐసిఐ బ్యాంకు ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన లస్సి షాప్ ఫ్రాంచైసీ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. రానున్న వేసవికాలంలో ప్రజలు కూల్ డ్రింక్‌లు త్రాగి అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు వీలుగా లస్సి, పండ్లతో చేసిన జ్యూస్‌లు సేవించాలని కోరారు. షాపు నిర్వాహకుడు రమేష్ మాట్లాడుతూ ఈ లస్సి షాప్‌లో స్వీట్ లస్సి, సాల్టెడ్ లస్సి, లస్సి విత్ ఐస్క్రీం, అన్ని రకాల ఫ్రూట్ జ్యూస్లు, అన్ని రకాల ఐస్ క్రీమ్ లు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మన్, నాగరాజు, దయాకర్, వెంకటేష్, ఏడుకొండలు, నర్సింహా పాల్గొన్నారు.

నేడు విజేతలకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ సూచనలతో జనవరి 30న నిర్వహించిన గ్రాండ్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నేడు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమం కోదాడ పబ్లిక్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పడిశాల రఘు సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, పలువురు ప్రజా ప్రతినిధులు, మీడియా రంగానికి చెందిన జిల్లా నాయకులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు. గ్రాంట్ లో ప్రతిభ ఘనపరిచిన ముగ్గురు విద్యార్థులతో పాటు మరో 12 మందికి కన్సోలేషన్ బహుమతులను సైతం అందజేస్తున్నామని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ప్రముఖులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

వైభవంగా పరమ పదోత్సవం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్థానిక వేణుగోపాల సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అధ్యయనోత్సవాలు మూడవరోజు ప్రాత కాలంగానే వైభవంగా జరిగాయి. ఉదయాన్నే పల్లకి సేవ జరిగింది దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అనంతరం ఉత్సవాల ప్రాముఖ్యతను ప్రధాన అధ్యాపకులు బద్రీ నారాయణ చార్యులు భక్తులకు ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. టీటీడీ ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు తిరుప్పావై ప్రచారకులు ముదుంబ దామోదరాచార్యులు పాడిన పాటలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, అధ్యాపకులు రామచంద్రాచార్యులు, అర్చకులు మురళీకృష్ణమాచార్యులు, భాస్కరాచార్యులు, మహిళ భక్తులు గాయకులు గుండా సుశీల, ఉప్పల పద్మ, వెన్న పద్మ, వంకాయల పద్మ, పిచ్చమ్మ, భారతమ్మ, సుకన్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఓటర్ల లిస్టు ప్రదర్శన

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ల జాబితాను జిల్లా సహాయ ఎన్నికల అధికారి ఎండిఓ సోమసుందర్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరి సింగ్, పర్యవేక్షణ అధికారి విజయ కుమారి, గ్రామ కార్యదర్శి స్వరూప, సంజయ్, సత్యనారాయణ రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది కోటి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-కోదాడటౌన్



ఎస్పీ ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని త్రివేణి డిగ్రీ కళాశాలలో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో విద్యార్థులు, యువత ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు,ఓ టి పి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే కాలేజి లో హాస్టళ్ల మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు."టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు త్రివేణీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు, షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, షీ టీమ్ కానిస్టేబుల్ యాకూబ్, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

టోల్ రుసుం మినహాయింపు ఇచ్చేంతవరకు ఉద్యమాలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి టోల్‌గేట్ నుండి ప్రయాణించేందుకు స్థానిక వాహన దారులకు మినహాయింపు ఇచ్చేంతవరకు ఉద్యమాలు ఆపేది లేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు హెచ్చరించారు. సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహసీల్దార్ సురగి సైదులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజాగా కోదాడ మిర్యాలగూడ రహదారిపై చిల్లేపల్లి వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన టోల్ వసూల్ కేంద్రంలో యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా స్థానికుల వద్ద టోల్ రుసుం వసూలు చేస్తుందని విమర్శించారు. టోల్ గేటుకు 20 కిలోమీటర్ల పరిధి మేరకు ఉచిత వాహన ప్రయాణ సౌకర్యం కల్పించేంతవరకు ఉద్యమిస్తామని, తక్షణమే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేయాలని లేని యెడల ఈనెల 15వ తేదీ నుంచి సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, యువజన సమాఖ్య నాయకులు నక్క వెంకట్, జాన్ సైదా, జాన్ మహమ్మద్, కరిష్మా హస్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామల్లో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలి'

నవతెలంగాణ-చింతలపాలెం



గ్రామలలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మదిర సత్యనారాయణ రెడ్డి. అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సమావేశంలో రాబోయే మండల ఎంపీపీ, జడ్పిటిసి ఎలక్షన్ లకు సంబంధించి మండల పార్టీ ఆధ్వర్యంలో చర్చించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రతి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతం గురించి చర్చించడం జరిగిందని, ఈ సమావేశంలో భాగంగా మండల కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మొర్తల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొత్త మది వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ పెరుగు సుబ్బారావు, గోపిరెడ్డి శివారెడ్డి, పోతంశెట్టి శ్రీనివాసరావు, కందుల రామకోటిరెడ్డి, షేక్ మై బల్లి, అమరబోయిన శ్రీనివాసరావు, కాకునూరి గోవింద రెడ్డి, ఎర్రం.శంబిరెడ్డి, చిలకల రోసిరెడ్డి, నెమలిపురి శ్రీనివాస్ రెడ్డి, పోటు వీరబాబు, నన్నేపంగు సత్యం, మధు, తిరుపతిరావు, కాటయ్య, కోటేశ్వరరావు, చిలక గోపయ్య, జోసఫ్, సాయిబాబు, లక్ష్మీనారాయణ, శాంతయ్య, ఉంగరాల సైదా, లాలయ్య, దాసు బ్రహ్మం, ఉప్పలపాటి నరేష్, శ్రీను, బిక్షం. శీను, హనుమంతరావు, నరసింహారావు, ఉపేందర్, సైదిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేపర్ కప్పుల్లో చాయ్.. యమ డేంజర్ !



- పేపర్ కప్పుల్లో టీ ఆరోగ్యానికి హానికరం
- తస్మాత్ జాగ్రత్త అంటున్న నిపుణులు
- మైక్రో ప్లాస్టిక్ తో పొంచి ఉన్న ముప్పు
- పేపర్ కప్పులను నిషేధించాలని సామాజిక కార్యకర్తల డిమాండ్

నవతెలంగాణ-తిరుమలగిరి

ఏ చాయ్ చెటుక్కునా తాగరా బ్బాయ్.. అంటూ చాలామంది టీ లవర్స్ రోజుకు నాలుగు ఐదు సార్లు టీ లాగించేస్తుంటారు. ఉదయం సాయంత్రం ఇంట్లో తాగే టీలతో పాటు వీలు దొరికిన, ఫ్రెండ్స్ కలిసిన, మీటింగ్‌కు వెళ్లిన బయట టీ తాగుతుంటారు. కొంతమంది కాఫీ పాలు తాగుతారు, అయితే బయట ఈ మధ్య చాలామంది పేపర్ కప్స్ వాడుతున్నారు, హోటల్లో యజమానులు గాజు గ్లాసులు పింగాణి కప్పులను సరిగా శుభ్రం చేయకపోవడం ఇందుకు ఒక కారణమైతే కరోనా తర్వాత ఈ జాగ్రత్తలు మరింత పెరిగాయి. దీంతో ఎప్పుడు టీ తాగినా పేపర్ కప్‌లో పోయమని అడిగి మరీ తాగుతున్నాం. కానీ ఈ పేపర్ కప్పుల్లో టీ తాగడం చాలా డేంజర్ అంటున్నారు నిపుణులు పరిశోధకులు.

పేపర్ కప్‌లో ప్లాస్టిక్..

పేపర్ కప్పు అనగానే పూర్తిగా పేపర్‌తో తయారు చేస్తామని భావిస్తాం, కానీ ఇది పూర్తిగా పేపర్‌తో తయారు కాదు పేపర్‌తో తయారు చేస్తే అది వేడి టీ పోస్తే అలాగే నిలబడి ఉండదు అలా నిలబడి ఉండటానికి కారణం అందులో కూడా ప్లాస్టిక్ లేయర్ ఉంటుందని నిపుణులు అంటున్నారు.

ఐఐటీ ఖరగ్ పూర్‌లో పరిశోధన..

తాజాగా పేపర్ కప్పుల వినియోగంపై ఐఐటి ఖరగ్ పూర్ వారు ఇటీవల పరిశోధన చేశారు. ఇలాంటి కప్స్‌లో వేడి వేడి టీ, కాఫీ, పాలు పోసిన పదిహేను నిమిషాల తర్వాత 25 వేల మైక్రాన్ సైజు పార్టికల్స్ టీ లేదా కాఫీలో కలుస్తున్నట్లు గుర్తించారు. అయాన్స్ టాక్సిక్ హెవీ మెటల్స్ ఇందులో కలిసిపోతాయి అంటున్నారు.

ఏం జరుగుతుందో తెలుసా ?

పేపర్ కప్పుల్లో రోజుకు మూడుసార్లు 100 మిల్లీలీటర్ల చొప్పున వేడి వేడి టీ తాగితే... 75 వేల హానికర మైక్రో ప్లాస్టిక్ కణాలు శరీరంలోకి ప్రవేశిస్తాయని వెల్లడించారు. ఈ విధంగా శరీరంలోకి చేరే ప్లాస్టిక్ క్యాన్సర్ వంటి భయంకరమైన రోగాలకు కారణమవుతుందని అధ్యయనం ద్వారా నిపుణులు తెలిపారు. అదేవిధంగా ఇలాంటి ప్లాస్టిక్ మిక్స్ అయి ఉన్న పేపర్ కప్స్‌లో టీ తాగడం వలన గుండెపోటు వచ్చే ప్రమాదం ఉందని, బీపీ కూడా రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. పేపర్ కప్పుల్లో టీ తాగితే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లేదని ఖరగ్పూర్ పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. కనుక ఇలాంటి కప్పుల్లో టీ, కాఫీ, పాలు తాగడం ఇప్పటినుంచే మానేయడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-మోటకొండూరు



మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ పుట్టిన రోజు వేడుకలు పార్టీలకతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎగ్గిడి వెంకటేష్, ఎండి. బురాన్,అనంతుల నర్సిరెడ్డి, వంగపల్లి మొగులయ్య, భూమండ్ల వీర మల్లేష్, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల పాండు, బొట్ల ప్రశాంత్, కొంపల్లి పరుశరామ్, గంధమల్ల రాజు, వంగపల్లి నరేష్, బీరకాయల కిరణ్ గణేష్, కిషన్ కుమార్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీని కలిసిన వ్యకాస సభ్యులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలో నూతనంగా ఎన్నికైన జాన్‌వెస్లీని సోమవారం హైదరాబాదులో ఆలేరు వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ నుండి శుభాకాంక్షలు తెలుపుతూ మండల కార్యదర్శి జూకంటి పౌల్, అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సీపీఐ మండల కమిటీ సభ్యులు సుధగాని సత్యరాజయ్య, రైతు సంఘం నాయకులు బండ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ పార్టీ బలోపేతానికి పలు సూచనలు చేసినట్టు చెప్పారు.

ఆర్థిక చేయూతనిచ్చిన సహ విద్యార్థులు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కానుకుంట నర్సిరెడ్డి వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. క్యాన్సర్ వ్యాధితో ఇటీవల నర్సిరెడ్డి మృతి చెందడంతో భార్య సునీత, చిన్న పిల్లలైనా ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎలిమినేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2002-2003 విద్యా సంవత్సరం పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన సునీత సహ విద్యార్థులు సుమారు రూ.85 వేలను సేకరించి సోమవారం సిరిపురం గ్రామంలోని సునీత ఇంటికెళ్లి ఆర్థికసాయం అందజేశారు.కుటుంబసభ్యులను ఓదార్చి మనోధైర్యం కలిగించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మంకాల జ్యోతి, భరత్‌కుమార్, నాతి రమేష్, పొట్ట రాధ, గడ్డం మమత, ఆరూరి నాగమణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు అండగా నిలుస్తున్న జాంబవ మహాసేన

నవతెలంగాణ-రామన్నపేట

ఆర్థికంగా మానసికంగా ఇబ్బంది పడుతున్న అనేకమంది అభాగ్యులకు జాంబవ మహాసేన అండగా నిలుస్తుంది. రామన్నపేట మండలంలోని నిర్నెముల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చిప్పలపల్లి రామక్క మృతి చెందడంతో జాంబవ మహాసేన సోమవారం రూ.12,600 ఆర్థికసాయంతో పాటు నిత్యావసర వస్తువులను రామక్క కుటుంబానికి అందజేశారు. జాంబవ మహాసేన ఎల్లప్పుడూ నిరుపేదలకు అండగా నిలుస్తుందని, వారికి మనోధైర్యాన్ని కల్పిస్తుందని జాంబవ మహాసేన సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, నోముల సుదర్శన్, చిప్పలపల్లి రవీందర్, నోముల మల్లేష్, నోముల విష్ణు, చిప్పలపల్లి పరశురాములు, ముత్యాల శివ, నోముల పతాప, చిప్పలపల్లి రామచంద్రం, నోముల కృష్ణ, చిప్పలపల్లి రాములు తదితరులు పాల్గొన్నారు.



చేయూత నిచ్చిన చిన్ననాటి స్నేహితులు

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని మునిరాబాద్ గ్రామానికి చెందిన పాండాల శ్రీలత భర్త ప్రవీణ్‌గౌడ్ కొన్ని రోజుల కింద గుండెపోటుతో మరణించారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న పదవ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలాల్ పురం(2006-2007) బ్యాచ్ విద్యార్థులు శ్రీలత కుటుంబాన్ని పరామర్శించారు.సోమవారం రూ.81500 ఆర్థికసాయం అందజేశారు.తోటి స్నేహితురాలికి ఇలా కావడంతో మిత్రులందరూ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు, స్నేహితురాళ్లు, పాల్గొన్నారు.

మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటం ఫలించింది

నవతెలంగాణ-రామన్నపేట

మూడు దశాబ్దాల ఎస్సీ వర్గీకరణ పోరాటానికి ఎట్టకేలకు కాంగ్రెస్‌తో న్యాయం జరిగిందని కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ యువజన నాయకులు నోముల విష్ణు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం అయన విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటనను నిలబెట్టుకున్నారన్నారు. వర్గీకరణపై నలుగురు మంత్రులతో కమిటీ, హైకోర్టు జడ్జి షమీమ్ అక్తర్‌తో ఏకసభ్య కమిషన్ వేశారని తెలిపారు. కమిషన్ నివేదిక ఇచ్చిన వెంటనే ఈనెల 4న ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి మాదిగలకు న్యాయం చేశారని తెలిపారు. దేశంలోనే తెలంగాణలో మొట్టమొదటగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సీఎం రేవంత్‌రెడ్డి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, మంత్రి దామోదర రాజనర్సింహకు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు, మంత్రివర్గానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణతో మాదిగలకు, మాదిగ ఉపకులాలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో న్యాయం జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

విద్యార్థులతో భోజనం చేసిన జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి మాధవిలత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని జనంపల్లిలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, కళాశాలను జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి మాధవి లత సోమవారం సందర్శించి, విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అంతకుముందు పాఠశాలలో విద్యార్థినులకు అందచేస్తున్న భోజనాన్ని పరిశీలించారు.వారి ఆరోగ్య స్థితి, పరిశుభ్రత, విద్యార్థినులు ఉంటున్న హాస్టల్, వారికి కల్పిస్తున్న వసతులు మొదలగు అంశాలపై పరిశీలించి, విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించి పాఠశాల ప్రిన్సిపాల్‌కు, సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ యూనిట్ ప్యానెల్ లాయర్ మామిడి వెంకట్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేతన్న పొదుపు పథకానికి దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం నేతన్న పొదుపు స్కీమ్‌లో భాగంగా, చేనేత కార్మికుల నుండి చేనేత జౌలి శాఖ అధికారి ఏడీఓ సత్యనారాయణ దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివర్స్ వర్కర్ల నుండి నేరుగా ఈ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. వివర్స్‌కు నెలకు రూ.1200, వర్కర్స్‌కి రూ.600 చొప్పున ప్రతినెలా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.నెల15 వరకు దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. 16 నుండి డోర్ టు డోర్ దరఖాస్తుల వెరిఫికేషన్ జరుగుతుందన్నారు.తద్వారా పనిచేసే నిజమైన కార్మికులకు గుర్తించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండలంలోని పటేల్‌గూడెం గ్రామంలో వ్యవసాయకార్మికసంఘం సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు జూకంటి పౌల్, బొమ్మకండి లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్, పన్నాం లక్ష్మయ్య గ్యార అశోక్ తదితరులు పాల్గొన్నారు.



ఓటర్ లిస్టును ప్రదర్శించిన ఎంపీడీవో

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భువనగిరి మండలానికి సంబంధించి ఎంపీటీసీ,జెడ్పీటీసీ నియోజకవర్గాల ఓటర్ లిస్టును సోమవారం భువనగిరి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ నోటీసుబోర్డుపై ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినాకర్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంతా నిర్లక్ష్యం.. అపరిశుభ్రత

- ప్రిన్సిపాల్ తీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవు
- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని జనంపల్లి గ్రామ సమీపంలో ఉన్న జనంపల్లి గురుకుల బాలికల పాఠశాలలో అంతా నిర్లక్ష్యం.. అంతా అపరిశుభ్రత తాండవిస్తుండడంతో సోమవారం కలెక్టర్ ఎం హనుమంతరావు ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ చేశారు. అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను, నీటి ట్యాంకులను చూసి అయినా ప్రినిపాల్, సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంట్లో ఇలాగే ఉంచుకుంటారా అని ప్రశ్నించారు. పేద పిల్లలు చదువుకునే పాఠశాల అని, అందరం బాధ్యతాయుతంగా పనిచేయాలని, చేయించాలని సూచించారు. బాత్రూముల పైకి ఎక్కి నీటి ట్యాంకులను పరిశీలించారు.అందులో ఉన్న జిర్రపురుగులు, చనిపోయిన జెర్రీలు నీటిపై తేలియాడుతూ కనిపించాయి. నాచుతో నిండిపోయిన ట్యాంకులను చూసి వెంటనే వీటిని శుభ్రం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఇలాంటి నీటితో విద్యార్థులు స్నానాలు చేస్తే చర్మవ్యాధులు రాక ఊరుకుంటాయని ప్రశ్నించారు. నీటి ట్యాంకులను సులభంగా కడిగే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని పీఆర్ఏఈని ఆదేశించారు. వారానికి ఒకసారి పాఠశాలను సందర్శించాలని ఎంపీడీవో, తహసీల్దార్‌లను ఆదేశించారు. రేపే 10- 20 మంది సిబ్బందిని పెట్టి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించాలని ఎంపీడీఓ భూక్యా యాకూబునాయక్‌ను ఆదేశించారు. హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. నీవు(ప్రిన్సిపాల్) కరెక్ట్‌గా పని చేస్తే ఇలాంటి పరిస్థితులు ఉండవని..నువ్వు తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థినులతో మాట్లాడిన సందర్భంలో దురద వస్తుందని, వంకాయలు, ఆలుగడ్డలు, కూరగాయలు చిన్నగా కాకుండా పెద్దపెద్దగా కట్ చేస్తున్నారని, ఒక్కోసారి రుచిగా ఉండడం లేదని చెప్పారని తెలిపారు. కోతుల బెడద కూడా బాగా ఉందని, ఈ బెడదను నివారించడానికి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పక్షాన ప్రయత్నం చేస్తామని తెలిపారు. విద్యార్థినులు కూడా బాగా చదువుకుంటున్నారని, వారితో మాట్లాడినప్పుడు వారికి చదువు పట్ల ఉన్న శ్రద్ధ నాకు కనపడిందని, చదువులో జమ్‌గా ఉన్నారని ఆయన తెలిపారు.అధికారులు నిరంతరం పాఠశాల పనితీరుపై పర్యవేక్షణ చేస్తారన్నారు. నిన్న పేరెంట్స్ సమావేశంలో కొంతమంది పేరెంట్స్ వ్యక్తం తీసిన అసౌకర్యాలను, ఇబ్బందులను పత్రికలలో వచ్చిన కథనాలను సర్ప్రైజ్ విజిట్‌గా వచ్చానని తెలిపారు. కొన్ని విభాగాలు బాగున్నా..చాలా మటుకు నిర్లక్ష్యం కనిపించిందన్నారు. ప్రిన్సిపాల్ గంట గంటకు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షించాలని, అది కొరవడిందన్నారు. బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రాజుకు కలెక్టర్ షోకాజు నోటీసు జారీ చేశారు. ఆయన పనితీరుపై విద్యార్థులు తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేయడంతో పాఠశాలను సందర్శించిన కలెక్టర్ షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో యాకూబ్‌నాయక్, పీఆర్ ఏఈ గాలయ్య, ట్రాన్స్‌కో ఏఈ కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ధర్నాకు తరలిన నాయకులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ సోమవారం హైదరాబాదు ఇందిరా పార్కు వద్ద ప్రజా సంఘాలు చేపట్టిన ధర్నాకు రైతుసంఘం జిల్లానాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు కోమటిరెడ్డి చంద్ర రెడ్డి, గొర్ల మేకలపెంపకందారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మద్దెపురం రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటిపౌల్, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, రైతుసంఘం మండల నాయకులు బండా శ్రీనివాస్, కేవీపీఎస్ మండల కార్యదర్శి గ్యార అశోక్,రైతు సంఘం ఆలేరు మండల కార్యదర్శి సుధగాని సత్య రాజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీలు పొన్నం లక్ష్మయ్య, భాస్కర్ , కొయ్య రమ్య, గ్యార విజయ, తాడూరి బాల, భిక్షపతి, పొందుగుల మరియమ్మ,గ్యార పోచమ్మ, విమల,శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆలేరులో...



ఆలేరులో...

రామన్నపేట: కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ హైదరాబాద్‌లోని ఇంద్రపార్క్ వద్ద నిర్వహిస్తున్న మహా ధర్నాకు సోమవారం రామన్నపేట మండలంలోని వివిధ నుండి ప్రజాసంఘాల బాధ్యులు తరలి వెళ్లే వాహనానికి జెండా ఊపి వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జల్లెల పెంటయ్య ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ అరచేతిలో బెల్లం చూపి మోచేతిని నాకించే చందంగా ఉందన్నారు.పేద బడుగు, బలహీనవర్గాలకు నిరాశజనకంగా ఉందని ఆరోపించారు. పేదలకు బడ్జెట్ తగ్గిస్తూ సంపన్నుల కొమ్ముగాస్తూ ప్రజాసంపదను కొల్ల గొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజా హక్కుల సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రామన్నపేట మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, సీఐటీయూ మండల కన్వీనర్ గోరికే సోములు, భవన, హమాలీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, బూడిద భిక్షం, మత్స్య సంఘం జిల్లా నాయకులు కందుల హనుమంతు, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటపాక శివ, తుర్కపల్లి నరేష్, రజక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామీ, పొన్నం ఉప్పాలయ్య డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు బొడిగ వెంకటేష్, పోగుల ఉపేందర్, మండల నాయకులు మేడి గణేష్, వేముల సైదులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలి



నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ మండలం గుండ్లబావి గ్రామపంచాయతీ పరిధిలోని సైదాబాద్ గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షులు గంగాపురం వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ,చౌటుప్పల్ మండలఆధ్వర్యంలో ఇన్‌చార్జిలుగా నియమితులైన బొబ్బిళ్ళ మురళిగౌడ్,దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జిలు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో గ్రామంలో పార్టీ గెలిచే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పలు పథకాలకు సంబంధించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ఉచిత 200 యూనిట్ల కరెంటు, ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్‌కు అండగా నిలబడే విధంగా ప్రజలకు వివరించాలన్నారు. గ్రామంలోని పలు సమస్యలను ఇప్పటికే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లామన్నారు.త్వరలోనే గ్రామ సమస్యలన్ని పరిష్కారం అవుతాయన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ గుండ్లబావి గ్రామపంచాయతీ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

సాగునీరు సాధనే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



సాగునీరు సాధించడమే లక్ష్యంగా శ్రీ శ్రీ ఆందోల్ జలసాధన సమితి కృషి చేస్తుందని మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షత నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ తెలంగాణ జల సాధన సమితి కన్వీనర్ కట్ట భగవంతరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సోమవారం రిక్కల నిర్మలనర్సిరెడ్డి గార్డెన్ ఎల్లగిరి గ్రామంలో శ్రీశ్రీ ఆందోల్ జలసాధన సమితి ఆధ్వర్యంలో సాగునీరు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని చౌటుప్పల్ మండలం పైభాగాన గ్రామస్తులు ఏకమై ముక్తకట్టంతో నినాదాలు చేశారు. అనంతరం ఎల్లగిరి,కైతాపురం,ఎల్లంబావి, ఆంతమ్మగూడెం, కొయ్యలగూడెం, మల్కాపురం,తుప్రాన్పేట గ్రామాల రైతులు,రైతు కూలీలు వ్యవసాయం పైన ఆధారపడే సబ్బండ వర్గాల ప్రజలు కరువులో ఉన్న ప్రాంతానికి సాగు నీరు తేవడమే ధ్యేయంగా పనిచేస్తామని సూచించారు.ఈ ప్రాంతములోని చెరువులు, కుంటల్లో నీరు లేక ప్రాంతం అంత ఎడారిగా మారుతుందని వాపోయారు. ఇదేవిధంగా ఉంటే మునుముందు త్రాగడానికి నీరు దొరకక మనుషులకే కాకుండా పశు, పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఈ సమావేశంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు రెక్కల ఇందిరసత్తిరెడ్డి గుర్రంకొండయ్య,యాదయ్య, కందిలక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీలు, సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తిని మించినది మరొకటి లేదు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉపాధ్యాయ వృత్తిని మించినది మరొకటి లేదని, పవిత్రమైనదని శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్, బండి రాజుల శంకర్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో సోమవారం శ్రీ రామకృష్ణ విద్యాలయంలో విద్యార్థులచే స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత ఆ పిల్లల క్షేమాన్ని, ఉజ్వల భవిష్యత్తును కోరుకునేది విద్యాబుద్ధులను నేర్పే గురువు మాత్రమేనని పేర్కొన్నారు. అందుకే ఆచార్యదేవోభవ అంటూ గురువుకు అంతటి ఉత్కృష్టమైన స్థానాన్ని ఇవ్వడం జరిగిందన్నారు.ఈ ఉత్సవంలో వివిధ పదవులు చేపట్టిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రిగా చరణ్ నాయక్, ఎంపీగా అన్వార్, ఎంఎల్ఏగా అఖిల్ యాదవ్, డీఈఓగా ఓ.అక్షయ, డిప్యూటీ ఈఓగా సాత్విక్, ఎంఇఓగా భవాని, ప్రిన్సిపాల్‌గా లోకేశ్, వైస్‌ప్రిన్సిపాల్‌గా మహేశ్వరి, కలెక్టర్‌గా రాంచరణ్, డాక్టర్లుగా వర్షిత, శాలిని, ఉపాధ్యాయులుగా సాయిప్రసన్న, బి.అక్షయ, ప్రణీత్‌కుమార్, జి.అక్షయ, ఐశ్వర్య చౌదరి, నవ్య తదితరులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, ఎం.కృష్ణమూర్తి, వేముల భవాని, హేమలత, మౌనిక విద్యార్థులు పాల్గొన్నారు.

కుంభమేళాలో స్నానమాచరించిన మంత్రి ,ప్రభుత్వవిప్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళలో పుణ్య స్నానాల కార్యక్రమం ఉత్సాహంగా సాగుతోంది. కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తుండగా మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య హైదరాబాద్ నుండి ఉత్తరప్రదేశ్‌కు ప్రత్యేక విమానంలో వెళ్లి కుంభ మేళాలో పుణ్య స్నానాలను ఆచరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మహా కుంభమేళాలో పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించడంతో తన జీవితం ధన్యమైందన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో ఈ ఘట్టం చారిత్రాత్మక క్షణమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలేరు నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని,స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని మొక్కులు చెల్లించి పుణ్యస్నానం ఆచరించానన్నారు. ప్రయాగ విష్ణు, శివాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు.మంత్రిని, ప్రభుత్వ విప్‌ను ఆలయ కమిటీ వారు ఆహ్వానించడంతో పాటు పూలమాలలేసి శాలువాలతో సన్మానించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండలం బొందుగుల గ్రామంలో 2004-2005 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మే ళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. పూర్వ విద్యార్థులు, విద్యనేర్పిన గురువులతో కలిసి రోజంతా పాఠశాల ఆవరణలో సంతోషంగా గడుపుతూ చదువుకున్న సమయంలో తీపిజ్ఞాపకాలను గుర్తుచేసుకొని గురువుల ఆశీర్వాదం పొందారు.గురువులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. అందరు కలిసి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా గురువులు మాట్లాడారు.

కల్యాణం... కమనీయం

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామంలో సోమవారం శ్రీ భ్రమరాంభ,కేతమ్మ మల్లికార్జున స్వామి జాతర అంగరంగ వైభవంగా కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు.భక్తులు భారీఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామి, అమ్మవార్లకు నైవేద్యం సమర్పిస్తారు.పట్నం వేసి కల్యాణం జరిపించి మొక్కు తీర్చుకుంటారు. ఈ కార్యక్రమంలో నాయినిఅశోక్‌యాదవ్, అండమైననరసింహ, చీరమల్లేష్, బాలకృష్ణయాదవ్,రాములుయాదవ్, చీరఈదయ్య, మల్లేష్‌యాదవ్, రామస్వామి పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఎజీఎస్ ఫంక్షన్‌హాల్‌లో, ఎస్ఆర్ జూనియర్ కళాశాల 2013-15 ఇంటర్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు 10 ఏండ్ల అనంతరం ఆత్మీయ సమ్మేళనం నిర్వహి ంచారు.ఈ ఆత్మీయ సమ్మేళా నానికి కళాశాల పూర్వపు ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేష్, అధ్యాపకులు పోలో జు ఆంజనేయులు, మామి డాల కిరణ్ హాజరై మాట్లా డారు. స్నేహబంధం ప్రపం చంలో వెలకట్టలేనిదని, భవిష్యత్తుకాలంలో పరస్పరం సహాయ సహకారాలు అంది పుచ్చుకోవాలని ఆకాంక్షించారు.10 ఏండ్ల తర్వాత తీపిగుర్తులను, గత స్మృతులను నెమరేసుకున్నారు.ఆటాపాటలతో అలరించారు. ఆత్మీయతను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన నీల పెద్దిరాజు ప్రమాదానికి గురికాగా పెయింటర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం రూ.9వేల ఆర్థికసాయం చేసి, పరామర్శించి మనోధైర్యాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు. కలకుంట్ల చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు బొట్టు భాను. ప్రధాన కార్యదర్శి వడ్లకొండశేఖర్, సభ్యులు పశుల వీరేశం, చల్లూరి బాలస్వామి, కలకుంట్ల అశోక్,కలకుంట్ల నాగరాజు, కలకుంట్లకలకృష్ణ, భానుచందర్‌పెద్ద, కలకుంట్ల భానుచందర్ చిన్న కలకుంట్ల సందీప్‌కుమార్, ఇటికాల క్రాంతికుమార్, కలకుంట్ల మహేష్, కలకుంట్లబాబు,పొన్నమైన ఉప్పలయ్య, కుందనపల్లిరాజు,గౌరయిపల్లి స్వామి, కలకుంట్ల వెంకటేష్, కలకుంట్ల రాంచంద్రం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

మిర్యాలగూడ మండల పరిషత్‌లో ఓటర్ల జాబితా

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామ పంచాయతీల వారీగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓటర్ల జాబితాను స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.శేషగిరి ర్మ నోటీసు బోర్డుపై ప్రజల పరిశీలన కోసం సోమవారం పెట్టారు. నామినేషన్ నోటిఫికేషన్ వెలువడే లోగా గ్రామాల్లో ఓటు నమోదు కొనసాగుతుందని, అనుబంధ జాబితా కూడా వస్తుందని ఎంపిడిఓ శర్మ తెలిపారు. కార్యక్రమంలో పర్యవేక్షకులు కరుణాకర్ రావు, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సీతారాంరెడ్డి కుటుంబానికి గుత్తా సుఖేందర్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-నేరేడుచర్ల



నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం సీతారాం రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీతారాం రెడ్డి 23 ఏండ్లు నేరడుచర్ల సర్పంచ్‌గా గ్రామానికి ఆయన చేసిన అభివృద్ధి సేవలు మరువలేనివని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ తాళ్ల సురేష్‌రెడ్డి, రామాపురం మాజీ సర్పంచ్ చింతమల సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ శీను, కాంగ్రెస్ నాయకులు గుంటూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోర్టు నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని కొమ్మాయిగూడెం రోడ్డులోని సబ్బం బోళ్ళ సమీపంలో సబ్‌కోర్టు నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం చౌటుప్పల్ ఆర్డీవో వి.శేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ధర్మారెడ్డి కాలువపై వంతెన నిర్మిస్తానన్నారు. అనంతరం భువనగిరి రోడ్డు సమీపంలో అన్యాక్రాంతమవుతున్న లోతుకుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా లోతుకుంటలో సర్వే నిర్వహించి సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేసి, ఫినిషింగ్ వేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజనార్థం స్థలాన్ని వాడుకోవడానికి ఎలాంటి అడ్డంకులు ఉన్నాయో పరిశీలించి నివేదిక రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీవో భూక్యాయాకుబ్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరు నర్సింహ,గంగుల వెంకట రాజారెడ్డి, పున్న జగన్మోహన్, జినుకల ప్రభాకర్, జెల్లా వెంకటేశం, రామిణి రమేష్, గోదాసు పృథ్వీరాజ్, మహమ్మద్ రెహాన్, మహమ్మద్ జమీరొద్దీన్, గుత్తా నర్సింహారెడ్డి,ఎండి అక్రమ్, కొమ్ము శేఖర్, పల్లపు రాములు, పెద్దగోని వెంకటేశం, కునూరు కృష్ణగౌడ్, సుక్క శ్రవణ్‌కుమార్, గురుకు శివ, కోట సుధాకర్, కందుల శివ, తదితరులు పాల్గొన్నారు.

జినుకుంట్ల లింగయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నల్లగొండ



సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జినుకుంట్ల లింగయ్య సోమవారం సాయంత్రం 6:30 గంటల ప్రాంతంలో మరణించారు. ఆయన మృతిపట్ల నల్గొండ మాజీ శాసన సభ్యులు నంద్యాల నరసింహారెడ్డి, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు ప్రభావతి, నాగర్జున, సయ్యద్ హాశం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. జినుకుంట్ల లింగయ్య కొయ్య అనంత రెడ్డి, చిలకరాజు మారయ్య, నాయకత్వంలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పని చేశారని గుర్తు చేశారు. సీపీఐ(ఎం) నల్లగొండ డివిజన్ కమిటీ సభ్యులుగా, గీతకార్మిక సంఘం నల్లగొండ డివిజన్ కార్యదర్శిగా, అధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా, ధర్వేశిపురం గ్రామానికి సర్పంచ్‌గా పని చేశారని పేర్కొన్నారు. కనగల్ మండలంలో అనేక గ్రామాలలో భూమి పేదలకు పంచడంలో కీలక పాత్ర పోషించారు. కనగల్ ఉద్యమ నిర్మాణంలో పాత్ర నిర్వహించారు. ఆయన మృతిపట్ల సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తుందని తెలిపారు. తుది శ్వాస విడిచే వరకు అచెంచల విశ్వాసంతో కమ్యూనిస్టు పార్టీలోనే కొనసాగారు, ఆయన అంత్యక్రియలు కనగల్లు మండలం దర్వేశిపురం గ్రామంలో నేడు మధ్యాహ్నం జరుగుతాయని తెలిపారు.

మున్సిపల్ షాపింగ్ అద్దె బకాయిలు చెల్లించాలి : కమిషనర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లో అద్దెలు చెల్లించని మొండి దుకాణ దారులపై మున్సిపల్ అధికారులు కఠినంగా వ్యవహ రిస్తున్నారు. నోటీసు ఇచ్చిన అద్దె చెల్లించని మొండి బకాయి దారుల దుకాణాలకు సీలు వేసే కార్యక్రమం సోమవారం ముమ్మరం చేశారు. కాంప్లెక్స్ లో 8 దుకాణదారులు గత 10 నుండి 20 నెలలుగా 10,29,170 రూపాయల బకాయిలున్నారు. దీంతో దుకాణం నెంబర్ 5, 6,13, 15, 45, 59, 74, 75లకు మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ ఆదేశాలతో అధికారులు సిబ్బందితో వెళ్లి తాళాలు వేసి సీలు వేశారు. అత్యధికంగా షాపు నంబర్ 45 ఉన్న అతను రూ.1,99, 395 బకాయి ఉన్నట్టు అధికారులు తెలిపారు. అద్దె బకాయిదారులు ఇంకా ఉన్నారని నోటీసులిచ్చిన చెల్లించని వారీ షాపులు సీజ్ చేయనున్నట్టు, నిరంతరం కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు. దుకాణాల జప్తు కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ సాజి, జూనియర్ అసిస్టెంట్ ఎండి.మాజీద్, బిల్ కలెక్టర్ శ్రీనులు పాల్గొన్నారు.

సరస్ ప్రదర్శనకు ఆదరణ బాగుంది



- డీఆర్‌డీఓ వైస్ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తరపున ఈనెల 3న ప్రారంభమైన చేనేత, పచ్చడ్లు, వన్ గ్రామ అర్నమెంట్స్, మట్టి పాత్రలు ప్రదర్శనకు వినియోగదారుల నుంచి ఆదరణ బాగా లభించిందని డీఆర్‌డీఓ వైస్ శేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం సరస్ ముగింపు సమావేశం టీటీడీ కళ్యాణ మండపంలో నిర్వహించారు. గత వారం రోజులుగా టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ తరపున ఏర్పాటు స్టాల్స్‌లలో అమ్మకాలు, ప్రదర్శనలు లాంటివి మంచి అమ్మకాలు జరిగావని స్టాల్స్ నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలు సభ్యులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలు చాలా అభివృద్ధి చెందుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్టాల్స్ నిర్వహించిన వారికి, ఆఫీస్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యమంలో అడిషనల్ డి ఆర్ డి ఓ. నాబార్డ్ డీడీఎం, డీఎఫ్ ఓ, వీడి మార్కెటింగ్ డీపీయం, ఏపీఎం, అడ్మిన్ అసిస్టెంట్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మార్చి 28న చలో ఢిల్లీ

నవతెలంగాణ-డిండి



కార్మిక చట్టాలు అమలు చేయాలని మార్చి 28న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. డిండి మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికల కోసం సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని మార్చి 28న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.. భవన కార్మికులకు అన్ని సంక్షేమ ప్రయోజనాలు కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఛలో ఢిల్లీలో భాగంగా భవన నిర్మాణ కార్మికులు పార్లమెంట్ మార్చ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎల్మినేటి దేవయ్య, బుషిపాక లింగమయ్య, ఎన్నిక సత్తయ్య దాసరి ఆంజనేయులు, తోటపల్లి మల్లేష్, బి వెంకటయ్య భూతుర్పర్ వెంకటయ్య, బి శ్రీను, రాగం కుర్మయ్య, ఇస్లావత్ బలరాం, కాంపల్లి వెంకటయ్య, ఎల్మినేటి ఇద్దాస్ పాల్గొన్నారు.

పప్పుధాన్యాలపై అవగాహన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



ప్రపంచ అపరాల (పప్పు ధాన్యాల) దినోత్సవాన్ని మండలంలోని, బొమ్మాయిపల్లి గ్రామంలోని గ్రామ పంచా యతి ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులు రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమములో భాగంగా వ్యవసాయ విద్యార్థినిలు శిరీష, సుజాత, శ్రావణి, అంజలి, శివాని, శ్రీలత వ్యవసాయంలో పప్పుధాన్యాల ప్రాముఖ్యత, ఆహారంలో వాటి యొక్క ప్రధాన్యత గురించి గ్రామస్తులకు వివరించారు. ప్రపంచ ఆరోగ్యానికి పప్పు ధాన్యాల శక్తి గురించి అవగాహన కల్పించారు. పప్పుధాన్యాలు అందరికి సంపూర్ణ పోషకాహారం అందిస్తాయన్నారు. సుస్థిర వ్యవసాయం, చవకైన పోషకాహారం, సమతుల ఆహారం, ఆహార భద్రత సాధనలో అపరాల సాగు ప్రధానపాత్ర పోషిస్తున్నదన్నారు. కంది, పెసర, మినుము, శనగ, సోయాచికుడు, అలసందలు లాంటి పప్పు ధాన్యాలు మన వంటల్లో విరివిగా కనిపిస్తాయన్నారు. అపరాలు అధిక మొత్తంలో మాంసకృత్తులు (ప్రోటీన్లను), విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచుపదార్థాలు, ఆంటీ ఆక్సిడెంట్లు కలిగి ఉండటం వలన మానవాళి ఆరోగ్యానికి పౌష్టికాహారం. పప్పు జాతి మొక్కలు వ్యవసాయ వైవిధ్యతకు పునాది. ఇవి వాతావరణంలోని నత్రజనిని భూమిలో స్థిరీకరించడం వల్ల భూసారం పెరుగుతుందన్నారు.బోలెపల్లి విద్యార్థులు సుస్మిత, వైష్ణవి, అదితీ, మౌనిక, తింటారని తాజుపూడి గ్రామంలో విద్యార్థులు మానస, మౌనిక, మనోజ, వందన, అంజనలు పాల్గొన్నారు.

ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చిలుకూరు

ఉరుసు ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆర్లగూడెం మాజీ ఉపసర్పంచ్ సైదులు అన్నారు. సోమవారం విలేకరులకు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఆర్లగూడెం గ్రామంలో గత 20 సంవత్సరాలుగా గ్రామంలో ఉరుసు ఉత్సవాల నిర్వహిస్తున్నందున ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించుకునేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈనెల 11, 12, 13 లలో మూడు రోజులు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామన్నారు. 13వ తేదీన గంధం ఊరేగింపు నిర్వహిస్తున్నందున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'తమను ఇబ్బందులు గురి చేస్తున్న నకిరేకల్ సీఐ పై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-నల్లగొండ

తమను ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు పెడుతున్న నకిరేకల్ సిఐ రాజశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని నకిరేకల్ మండలం తాటికల్ గ్రామానికి చెందిన మాచ్చపోతుల వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం పట్టణంలోని రామగిరిలో గల ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాటికల్ గ్రామానికి చెందిన నోముల రామలింగయ్య,నోముల సైదులు పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తుంటే వారి మీద చర్యలు తీసుకోమని తాను తన భార్య సరిత కోరగా పట్టించుకోకుండా సిఐ రాజశేఖర్ వారి వద్ద నుండి లంచాలు తీసుకొని తమ మీదనే ఉల్టా కేసులు పెట్టి జైలుకు పంపాడని అన్నారు.అధికారులకు అనేకమార్లు జిల్లా స్థాయి, నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదన్నారు. హైదరాబాద్ మల్టీ జోన్-2 పోలీస్ కమిషనర్ సత్య నారాయణకు వినతిపత్రం అందజేసిన పట్టిం చుకోకుండా మీ జిల్లాకు చెందిన పోలీస్ అధికారులను కలిసి వినతి పత్రం అందజేయాలని అన్నారని అన్నారు. అక్రమాలకు పాల్పడుతున్న సిఐపై చర్యలు తీసుకోకపోతే ఈనెల 20వ తేదీన హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు.

నేడు సినీ స్వరాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట



నేడు సాయంత్రం 5 గంటలకు జిల్లా బాల్ భవన్‌లో ఘంటసాల, ఎన్‌టిఆర్, ఏఎన్ఆర్, బాలుల వర్ధంతి, జయంతుల సందర్భంగా వారిని స్మృతిస్తూ సినీ స్వరాభిషేకం సుస్వరాల నీరాజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం స్థానిక బాల్ భవన్ ఆవరణలో బ్రోచర్ ఆవిష్కరించారు. సూర్యాపేటలో కళల అభివృద్ధిలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టామని ప్రముఖ గాయకులు, జూనియర్ ఘంటసాల అభివృద్ధి కమిటీ సభ్యులు బుర్రీ వికాస్, విశ్రాంత అధ్యాపకులు హమీద్ ఖాన్‌లు తెలిపారు. పలు ప్రాంతాల నుండి గాయని గాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పాటలతో నివాళులు అర్పించనున్నారని పేర్కొన్నారు. అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరింటెండెంట్ బండి రాధాకృష్ణ రెడ్డి, ఉమ, అరవింద్ శాస్త్రి, సింగ్, వీరు పాల్గొన్నారు.

వీధి కుక్కలు పట్టివేత



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో కుక్కల బెడద తప్పించే చేస్తున్న ప్రయత్నంలో భాగంగా మున్సిపల్ అధికారులు స్టెరిలైజ్ కార్యక్రమం సోమవారం చేపట్టారు. గత కొన్ని సంవత్సరాలుగా కుక్కల కాటుకు పలువురు గురయి ఇబ్బందులు పడుతున్నారని అనేక సార్లు ఫిర్యాదులు చేశారు. ఎట్టకేలకు స్వతంత్ర అనే సంస్థ నిర్వాహకులు సోమవారం ఉదయం కుక్కలను వల వేసి పట్టుకునే కార్యక్రమం ప్రారంభించారు. పట్టుకున్నారు. పట్టుకున్న కుక్కలను వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్టెరిలైజేషన్ కేంద్రానికి పంపి ఇంజెక్షన్లు ఇవ్వనున్నటు కమిషనర్ ఎండీ.యూసుఫ్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు తెలిపారు. వీధి కుక్కలు, పెంపుడు కుక్కలను కూడ స్టెరిలైజ్ చేస్తామని, ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. స్టెరిలైజ్ వల్ల కుక్కలు కరిచే అవకాశాలు లేవని కరిచిన ఎలాంటి అనారోగ్యానికి గురి కారని పేర్కొన్నారు.

వైభవంగా నరసింహుని కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి అనుబంధ దేవాలయం పాతగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసా గుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం నరసింహుని కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వ హించారు. ఉదయం తిరుమంజన ఉత్సవానంతరం కళ్యాణ మూర్తులైన లక్ష్మీ నరసింహ స్వామి వారిని హనుమంత వాహన సేవలో అంగరంగ వైభవంగా ఊరేగించారు. సాయంత్రం నిత్య ఆరాధనల అనంతరం పరాయికునులతో వేద పారాయణాలు హవనము నిర్వహించారు. రాత్రి 7:30 గంటల సమయంలో బ్రహ్మోత్సవ తిరు కల్యాణ అలంకార సేవ గజవాహనంపై లక్ష్మీ నరసింహ స్వామి ఆస్థాన మండపం కు విచ్చేయగా అర్చకుల వేద పండితుల సుముహూర్తంలో లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి మహిళా భజన మండలితో భజన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ చెందిన రాధిక సంగీత నృత్యాకారంతో భక్తి సంగీత కార్యక్రమాన్ని చేపట్టారు. బోనగిరి చెందిన సిరి కూచిపూడి నృత్యాలు వారితో కూచిపూడి నృత్యం నిర్వహించారు. ఈ వేడుకల్లో అనువంశిక ధర్మకర్త నరసింహ మూర్తి ఈవో భాస్కర్ రావుతో పాటు అధికారుల బృందం పాల్గొన్నారు.

సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో ఆదివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో సూర్యోదయ వాకర్స్ అసోసియేషన్ స ర్వసభ్యుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారి పూల నాగయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మోరిగాడి మల్లేష్‌గౌడ్, ఉపా ధ్యక్షులుగా బందెల సుభాష్, అంగడి ఆంజనేయులు. ప్రధాన కార్యదర్శిగా షరాబు సంతోష్, సహాయ కార్యదర్శిగా న్యాతగాని మల్లికార్జున్, కోశాధికారిగా బోడపట్ల శ్రీశైలం గౌరవ సలహాదారులుగా మంగ నరసింహులు, పుట్ట మల్లేష్, గిరిరాజు వెంకటయ్య కొలుపుల హరినాథ్, ఎమ్మెస్ విజయ్‌కుమార్, యంబ నరసింహులు, మాదాస్ జోసెఫ్, పూల శ్రావణ్ కుమార్, ముదికొండ శ్రీకాంత్, పత్తి వెంకటేష్, మొరిగాడి వెంకటేష్‌లను ఎన్ను కున్నారు. క్రీడా, వైద్య ఇతర స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేప ట్టాలని సమావేశంలో నిర్ణయించారు.ఎన్నికైన సభ్యులచే ఎన్నికల అధికారి, పూలనాగయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కార్యవర్గ సభ్యులను ,ఎన్నికల అధికారిని శాలువాతో సన్మానించారు.

పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

- తహశీల్దార్ అమీన్ సింగ్

నవతెలంగాణ-మద్దిరాల



పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి వంద శాతం మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలని తహశీల్దార్ అమీన్ సింగ్ విద్యార్థులకు సూచించారు. సోమవారం మండల కేంద్రంలో నీ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల ద్వారా విద్యార్థులు తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో సంబంధిత మండల విద్యాధికారి మద్దిరాల హై స్కూల్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కంది శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ ఆర్థికసాయం



నవతెలంగాణ-మోటకొండూరు

మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ చైర్మెన్ ఉన్నత పాఠశాలలో కంది శశిధర్‌రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్‌రాంరెడ్డి ఆధ్వర్యంలో రూ.20వేల అందజేశారు. మధ్యాహ్న భోజన వంటశాల కొరకు రేకుల షెడ్డుకు దాతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ చైర్మెన్ వాకిటి రాంరెడ్డి ప్రధానోపాధ్యాయులు (విద్యాధికారి) కె రఘురాంరెడ్డి, ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి,డైరెక్టర్ ఏనుగునాగిరెడ్డి, శ్వేతరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో డీఏవీ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన డీఏవీ జెన్కో పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు చెస్ ఆటలో తమ ప్రతిభను చాటి బహుమతులు గెలుచుకున్నారు. రాడికల్ చెస్ అకాడమీ సూర్యాపేట వారు నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి చెస్ పోటీల లో టీజీ జెన్కో డి ఏ వి హై స్కూల్ నాగార్జునసాగర్ విద్యార్థులు చెస్ అండర్ 7 బాలికల విభాగంలో రెండవ తరగతి చదువుతున్న వై .కార్తీక యశ్విని ప్రథమ బహుమతి, అండర్ 13 బాలికల విభాగంలో ఏడవ తరగతి చదువుతున్న సిహెచ్.తపస్విని ద్వితీయ బహుమతిని, చెస్ అండర్ 9 బాలుర విభాగంలో నాలుగో తరగతికి చెందిన వై .హిమాన్ష్ రెడ్డి ద్వితీయ బహుమతి నీ, అండర్ 11 బాలుర విభాగంలో ఎం శ్రీశాంత్ తృతీయ బహుమతి గెలుపొందారు . ఉత్తమ ప్రతిభను కనబరిచి బహుమతులు గెలుపొందిన విద్యార్థులను టీజీ జెన్కో సిఈ వి మంగేష్ కుమార్, యస్.ఈ బి.రఘురాం, సివిల్ యస్ఈ రామకృష్ణ రెడ్డి, డీఏవీ ఏఆర్ ఓ జి ఆర్ కె ప్రసాద్, పాఠశాల ప్రధా నోపాధ్యాయులు పి వాసుదేవ్, పి ఈ టి సాయికృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విరాళం

నవతెలంగాణ-అర్వపల్లి

శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి జనార్దన్ స్వామి వారికి రూ.50,000 చేక్‌ను ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపల్లి మధుసూదన్ రెడ్డి లిజిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేల్పుల రమేష్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైరబోయిన మహరాజ్, బైరబోయిన సైదులు, సోమన్నజి, కృష్ణమూర్తిజి, కర్నాకర్‌జి, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాలొగొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 11, 2025 | www.navatelangana.com

మహబూబ్‌ను పరామర్శించిన మున్సిపల్ మాజీ చైర్మెన్



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ ఎస్.కె జహంగీర్ తండ్రి ఎస్కే పెద్ద మహబూబ్ గుండె సమస్యతో అనారోగ్యానికి గురి కావడంతో విషయం తెలుసుకున్న దేవరకొండ మున్సిపల్ మాజీ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ సోమవారం పట్టణంలోని మహబూబ్ ఉంటున్నటువంటి నివాసానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. అధైర్య పడకుండా మంచి వైద్యం చేయించుకోవాలని పలు సూచనలు సలహాలు ఇచ్చి అనంతరం మహబూబ్ కు కొంత ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంట గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు మారం రవీందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు పంగ మల్లయ్య, బోడ యాదయ్య, మాజీ ఎంపీటీసీలు బొడ్డుపల్లి సైదులు, ఇస్లావత్ శంకర్, బచ్చనబోయిన యాదయ్య, శ్రీను ఉన్నారు.


'యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి'



నవతెలంగాణ-నాగారం

యువత జీవితంలో ముందుకు సాగేందుకు స్వయం ఉపాధిని ఎంచుకోవాలని నాగారం ఎస్ఐ ఐలయ్య అన్నారు. సోమవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లాలో డి.వీరలక్ష్మణరాజు ఉపాధి కోసం ఏర్పరచుకున్న రాయల్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ప్రభుత్వ ఉద్యోగాల పై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఏర్పరచుకొని జీవితంలో అభివృద్ధి వైపు అడుగులు వేయాలని ఆయన సూచించారు. స్వయం ఉపాధి ఏర్పాటు వలన యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య, కొండ మల్లేష్, గుండ్ల తిరుపతి, డి.వెంకన్న, ఎల్లయ్య, నరేష్, రవీందర్, జోసెఫ్, మహేష్, శివ, చంద్రశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ.. ఎన్నికలపైనే చర్చ



- ఎక్కడ నలుగురు నిలబడినా ఎన్నికలపైనే చర్చ
- నిస్వార్థంగా సేవచేసేవారికే ఓటేద్దామంటున్న ప్రజలు
- రిజర్వేషన్లకోసం ఆశావహులు ఎదురుచూపు

నలుగురు కూడితే చాలు పంచాయతీ ఎన్నికలపైనే చర్చించుకుంటున్నారు.నేను పోటీ చేస్తానంటే నేనంటూ కొందరు...ఎవరు పోటీలో ఉంటా రోనని మరికొందరు. యువతకే అవకాశం ఇవ్వాలని ఇంకొందరు ఇలా ఎవ్వరికి వారే చర్చించుకుంటున్నారు. ఈసారి హైదరాబాదు నుంచి వచ్చి పోయే వారికి ఓటేసేదే లేదు. స్థానికంగా ఉండి నిస్వార్థంగా గ్రామానికి, ప్రజలకు సేవ చేసే వారికే ఓటేద్దాం..అలాంటివారినే గెలిపించుకుందాం.ప్రతినోటా ఇదే మాట వినబడుతుంది. ఇలాంటి శపథాలు మాటల వరకే మిగిలిపోతున్నాయి.తీరా ఎన్నికల్లో ఎవరు ఎక్కువ ఇస్తే వారికే ఓట్లు వేస్తున్న పరిస్థితి కనబడుతుంది. రిజర్వేషన్లు మారుతాయా? మారితే తమ పరిస్థితి ఏంటి? మారకపోతే ఏంటి? అని ఎవరికి వారు ఆశావహులు లెక్కలు వేసుకుంటున్నారు.సర్పంచ్‌గా అవకాశం దొరకకపోతే ఎంపీటీసీగా ఎంపీటీసీగా రిజర్వేషన్ కుదరక పోతే జెడ్పీటీసీగా ఏదో ఒకటి పోటీ చేయాల్సిందే చేసి తీరుతా! తను ఆశించిన పార్టీ అవకాశం ఇస్తే సరి లేదంటే స్వతంత్రంగానైనా పోటీ చేసి తీరుతా! తగ్గేదేలే అంటూ శపథాలు చేస్తున్నారు.ఆశావహులు రిజర్వేషన్ల ప్రకటన కోసం వెయ్యికండ్లతో ఎదురుచూస్తున్నారు.

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలో ఒక్కో పార్టీ నుంచి ఒక్కో పదవికి 5నుంచి 10మంది పైనే అభ్యర్థిని నేను అంటే నేను అంటున్న పరిస్థితి దాపురించింది. ముఖ్యంగా అధికార కాంగ్రెస్ నుంచి పోటీ దారులు ఎక్కువగా ఉన్నారు.మండలంలో పదవుల కోసం, పైరవీల పరువు కోసం పార్టీని మారిన వారు లేకపోలేదు.గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేయడంతో గ్రామాల్లో మరింత ఊపు పెరిగింది.2018లో నిర్వహించిన ఎన్నికల్లో మండలంలో 31 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇందులో 12 పంచాయతీలను ఎస్టీలకు,11 పంచాయతీలను జనరల్ అభ్యర్థులకు, 4బిసి, 4 ఎస్సి అభ్యర్థులకు కేటాయించ డంతో ఆయా సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు గ్రామ పంచాయతీలకు కైవసం చేసుకున్నారు.అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ 20 గ్రామపంచాయతీలను,7 గ్రామ పంచాయతీలను కాంగ్రెస్,రెండు సీపీఐ, ఒకటి చొప్పున సీపీఐ(ఎం), స్వతంత్ర అభ్యర్థి గెలుచుకున్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో బీఆర్ఎస్ కు చెందిన ఐదుగురు సర్పంచులు కాంగ్రెస్‌లో చేరారు. ఆయా పార్టీలకు చెందిన సర్పంచుల సంఖ్యల్లో మార్పులు చేసుకున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ అత్యధిక మంది తాజా మాజీ సర్పంచులను కలిగి ఉంది.స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లు రాజకీయ పార్టీల కంటే వ్యక్తిగత పరిచయాలకే అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు.దీనికి తోడు అధికార పార్టీకి చెందిన వ్యక్తిని గెలిపించినట్లయితే గ్రామం అభివృద్ధి జరుగుతుందనే నమ్మకం ఓటర్లకు ఉంటుంది.స్థానికఎన్నికల్లో సత్తా చాటే ఎందుకు ఆయా రాజకీయ పార్టీలు వ్యక్తిగత ఇమేజ్‌తో పాటు,డబ్బులు పలుకు బడి కల్గిన అభ్యర్థులకై వేట మొదలు పెడుతున్నారు.హైదరాబాద్‌కు వెళ్లి డబ్బులు సంపాదించి పదవులపై ఆశ,ఆసక్తి కల్గిన వారు సర్పంచ్ పదవులకై ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలతో లాబీయింగ్ నడిపిస్తున్నారు.ఏ పార్టీ నుండి బరిలో నిలిస్తే గెలుస్తామని లెక్కలు తీస్తున్నారు.ఇప్పటికే కొందరు ఆ పార్టీల ముఖ్య నాయకుల చుట్టూ తిర్గుతున్నట్టు ప్రచారం జరుగుతుంది. మండలంలో కొంతమంది జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ పదవులను చేజిక్కించుకునేందుకు స్థిరాస్తులను సైతం అమ్మి డబ్బులు పోగు చేసి పెట్టుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆర్థికంగా వెసులుబాటు కలిగిన కొంతమంది నాయకులు ఇప్పటికే ఆయా గ్రామాల్లో పేదలకు,శుభ,అశుభ కార్యక్రమాలకు ఆర్థికసహాయాలు అందజేస్తూ ప్రచారాల్లో ముందుంటున్నారు. ఓటర్లను తమ వైపు తిప్పుకునేందుకు కులాలు,యువజన సంఘాల వారి గా సమావేశాలు పెడుతున్నారు.ఎన్నికల్లో మద్యం డబ్బు ప్రభావంలేకుండా ఓటు హక్కును వినియోగించుకునేందుకు కృషి చేస్తున్నామని ఓవైపు అధికారులు చెప్తున్నా అందుకు విరుద్ధంగానే అభ్యర్థుల ఎన్నిక ప్రక్రియ కొనసాగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

కాంగ్రెస్ విషయానికి వస్తే

రాష్ట్రంలో అధికారంలో ఉండడంతో ఆ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.అధికార పార్టీ అయినందున అభివృద్ధి జరుగుతుందనే ప్రచారం,సంక్షేమ పథకాల పేరుతో గెలవచ్చని ఒక్కో గ్రామంలో సర్పంచ్ పదవికి ఐదు నుంచి పదిమందిపైనే పోటీదారుల పేర్లు వినిపిస్తున్నాయి.జెడ్పీటీసీ, ఎంపీపీ పదవికి లెక్కే లేదు.పది నుంచి 20 మంది పోటీ దారులు నేనంటే నేనంటున్న పరిస్థితి నెలకొంది.గతంలో ఆయా పదవులను అనుభవించిన కొందరు తిరిగి పదవులను సంపాదించేందుకు ఆయా పార్టీలను వీడి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు.అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీనే నమ్ముకుని పనిచేస్తున్న వారికి పదవులు వరిస్తాయా పార్టీని మారిన వారికి వరిస్తాయా అన్నది ప్రశ్నార్థకమైంది. బీఆర్ఎస్ విషయానికి వస్తే:బీఆర్ఎస్ అధికారంలో లేకపోయినప్పటికీ కాంగ్రెస్ వైఫల్యాలను వివరిస్తూ గతంలో బీఆర్ఎస్ చేపట్టిన సంక్షేమ పథకాల పేరుతో పదవులు పొందాలని పోటీదారులు భావిస్తున్నట్లు తెలుస్తుంది.31 గ్రామపంచాయతీల్లో సగానికి పైనే తాజా మాజీ సర్పంచులు బీఆర్ఎస్ లోనే నిత్యం కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు.పార్టీ ఆదేశిస్తే తాము పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు.గత అనుభవాలను తీసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడుతామంటూ ముందుకు వస్తున్నారు. అధికారంలో లేని పార్టీ నుంచి గెలిస్తేనే తమ సత్తా తెలుస్తుందటున్నారు. వామపక్ష పార్టీల పరిస్థితి:పెట్టుబడి, రియల్ ఎస్టేట్ వ్యాపారులు రాజకీయాల్లోకి రావడంతో గ్రామాల్లో వామపక్ష పార్టీల ఓటు బ్యాంకు తగ్గిపోయింది.డబ్బు ప్రవాహంలో వామపక్ష పార్టీలకు రావలసిన పదవులను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొట్టుకపోతున్నారు.ఓటు బ్యాంకు కలిగిన ఆయా గ్రామాల్లో ఇతర పార్టీలతో ఎన్నికల అవగాహన కుదుర్చుకోక తప్పడం లేదు.సీపీఐ కాంగ్రెస్‌తో కలిసి పని చేస్తుందనే ప్రచారం వినబడు.సీపీఐ(ఎం) స్వతంత్రంగా లేదా పక్ష పార్టీలతో కలిసి వెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తుంది.బీజేపీ విషయానికి వస్తే: మండలంలో బీజేపీ శక్తి సామర్థ్యాలు తక్కువే నంటున్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాల పేరుతో పంచాయతీల్లో పోటీ చేసేందుకు ఆ పార్టీ అభ్యర్థులు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. అవసరమైతే బీఆర్ఎస్‌తో కలిసి పోటీ చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలుస్తుంది.

2018 ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్లు

1. నారాయణపురం జనరల్, 2.వాళ్ళపెల్లి బీసీ, 3.లచ్చమ్మగూడెం బీసీ, 4.పుట్టపాక బీసీ, 5.మల్లారెడ్డిగూడెంబీసీమహిళ, 6.చిల్లాపురం జనరల్ మహిళ, 7.కొతులాపురం జనరల్, 8.కొత్తగూడెం జనరల్ మహిళ, 9.చిమిర్యాల జనరల్,10.అల్లందేవి చెరువు జనరల్, 11. సర్వేలు ఎస్సీ, 12.జనగాం ఎస్సీ మహిళ, 13.గుడిమల్కాపురం జనరల్ మహిళ, 14.గుజ్జ జనరల్, 15.కంకణాలగూడెం ఎస్సీ మహిళ, 16.మహమ్మదాబాద్ జనరల్ మహిళ, 17.లింగంవారిగూడెం ఎస్సీ, 18.తుంబాయితండా జనరల్ మహిళ, 19.రాచకొండ జనరల్, 20.కడీలబాయితండా ఎస్టీ, 21.పొర్లగడ్డతండా ఎస్టీ మహిళ, 22.బోటి మీదితండా ఎస్టీ, 23.డాకుతండా ఎస్టీ మహిళ, 24.గంగమూలతండా ఎస్టీ మహిళ, 25.కడపగండితండా ఎస్టీ మహిళ, 26.కోర్రతండా ఎస్టీ, 27.మర్రిబాయితండా ఎస్టీ మహిళ, 28.పల్లగట్టతండా ఎస్టీమహిళ, 29.రాధానగర్‌తండా ఎస్టీ, 30.వాచ్యతండా ఎస్టీ, 31.వెంకంబాయితండా ఎస్టీ

మనిషి జీవితంలో స్నేహం అమృతతుల్యమైనది

- ప్రముఖ సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

మనిషి జీవితంలో స్నేహం అమృత తుల్యమైనదని సినీ గేయ రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రముఖ చరిత్ర పరిశోధకుడు రామోజు హరగోపాల్ కవితా సంపుటి దోస్తాన గ్రంథ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల స్నేహాన్ని అక్షర రూపంలో మలచి ఏదైనా కవితా సంపుటి దోస్తానా అన్నారు. హరగోపాల్ కవిగా చరిత్ర పరిశోధకులుగా, తెలుగు సాహిత్యచరిత్రలో నాకంటూ ఒక పేజీని నిర్మించుకున్నారని కొనియాడారు.150 పేజీలలో ప్రతి అక్షరం స్నేహ భావాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత డాక్టర్ తిరునగారి శ్రీనివాస్, డాక్టర్ పోరెడ్డి రంగయ్య, పెండెం సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



నవతెలంగాణ-గరిడేపల్లి

మండల కేంద్రమైనలో సోమవారం శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది నిర్వహించే స్వామివారి కల్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు హాజరవుతారు. ఈ ఏడాది కూడా స్వామివారి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మెన్ పెండెం శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేకువ జాము నుంచే స్వామివారి కళ్యాణం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనిలో భాగంగా వెంకటేశ్వర స్వామి అభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణంలో భాగంగా ఎదుర్కోళ్ల కార్యక్రమాన్ని ఉల్లాసభరితంగా భక్తులు నిర్వహించారు. స్వామివారి కల్యాణానికి ముందు ఉత్సవ విగ్రహాలను గ్రామంలో పురవీధుల గుండా మేళతాలలో తిప్పుతూ ఎదుర్కోళ్ల ఉత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి కల్యాణము అనంతరం ప్రత్యేక ఊరేగింపుని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్, పైడిమర్రి ప్రకాశం, ఎడ్ల అంజన్‌రెడ్డి, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మేకపోతుల నాగయ్య, మేకపోతుల చంద్రశేఖర్, రావుల రాజీవ్, కొలిపాక కృష్ణ, బొంత అంజన్‌రెడ్డి, సొంటి కన్నయ్య ఉరుముల నవీన్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం



నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి భక్తిశ్రద్ధలతో వైభవపేతంగా ఆలయ కమిటీ చైర్మెన్ ఏళ్ల నాగమణిబుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణతో నిర్వహించారు. స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ధ్వాజారోహణ, చతుర్వేద స్వస్తి, తీర్థప్రసాద ఘోష్టి కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం ఏబిఆర్ నాగమణి ట్రస్ట్ ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అప్పం రామేశ్వరం, మేక అశోక్‌రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, రాపోలు నరసింహ, బడుగు రమేష్, ఏళ్ల రాజశేఖర్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, దాసిరెడ్డి శ్రవణ్ కుమార్‌రెడ్డి, ఏళ్ల జ్యోతిఅనంతరెడ్డి, సూదుల చంద్రారెడ్డి, అప్పం పెంటయ్య, బల్గూరు అంజయ్య, కంకాల మల్లేష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాపార్క్ ధర్నాకు తరలిన సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఎండగట్టినందుకు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు, ఆలేరు పట్టణం నుండి సీపీఐ(ఎం) శ్రేణులు తరలివెళ్లారు. తరలిన వారిలో సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మొరిగాడి రమేష్, ఘనగాని మల్లేశం, చేక్క పరశురాములు, సభ్యులు అధిక సంఖ్యలో ఉన్నారు.

పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లిలోని శ్రీ రేణుక ఎల్లమ్మ గార్డెన్‌లో చెరువుగట్టు గ్రామ పంచాయతీ మాజీ వార్డు మెంబర్ కోక శోభ సంజీవ కూతుర్లు శ్రీ నిత్యశ్రీజల నూతన పట్టు వస్త్రలంకరణ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో,చెరువుగట్టు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ విజేతలకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ-శాలిగౌరారం

మిషన్ పరివర్తన్- యువతేజం లో భాగంగా శాలిగౌరారం జెడ్పిహెచ్ఎస్ లో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందినవారికి సోమవారం వల్లాల ఆదర్శ పాఠశాలలో సీఐ కొండల్ రెడ్డి,ఎస్సై సైదులు బహుమతులను ప్రదానం చేశారు. వల్లాల ఆదర్శ పాఠశాల టీంకు మొదటి బహుమతి గా 5000 నగదు మెమెంటో,ద్వితీయ బహుమతి గెలుచుకున్న నేతాజీ యూత్ క్లబ్ టీం కు 2500 రూపాయలు మెమెంటో ,మూడవ బహుమతి గెలుచుకున్న వల్లాల ఆదర్శ పాఠశాల టీం కు 1500 రూపాయల నగదు ను మెమెంటో ను అందజేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్,వల్లాల ఆదర్శపాఠశాల, కొండారం, శాలిగౌరారం పీడీలు మల్లేష్, అంజయ్య, జ్యోతి పాల్గొన్నారు.

ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో మెగా జాబ్‌మేళా



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని గాంధీపార్కు వద్ద ఉన్న ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో వివిధకంపెనీల వారిచే మెగాజాబ్‌మేళా కార్యక్రమాన్ని ఈ నెల 13న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మీ సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, ఐటీఐ, డిగ్రీ అర్హత కలిగిన నిరుద్యోగులు ఇంటర్వ్యూకు హాజరయ్యేటప్పుడు సంబంధిత స్టడీ సర్టిఫికెట్లు తీసుకురావాలని తెలిపారు. ఆమె వెంట కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, అధ్యాపకులు బి.పూజ, డి.పూజ, బి.శ్వేత, సంధ్య ఉన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

అక్కినపల్లి గ్రామానికి చెందిన ఆకుల యాదయ్య గౌడ్ సతీమణి ఆకుల మణెమ్మ అనారోగ్యము కారణంగా మరణించగ. వారి కుటుంబాన్ని. సోమవారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య పరామర్శించి 10000 రూపాయలు. ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి మాజీ సర్పంచ్ మాదాస్ చంద్రశేఖర్ ముద్దం శంకరయ్య , బందరపు వెంకన్న, కోణం సత్యం పాల్గొన్నారు..

యాతాకుల వెంకయ్య మృతికి సంతాపం




నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్న యాతాకుల వెంకయ్య అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ నకిరేకల్ పట్టణంలో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట నాయకులు తీగల వెంకన్న, శంకర్, నాగరాజు, సిహెచ్ సైదులు, సిహెచ్ రాజశేఖర్, నక్షంత్, గిరి, మహేష్ పాల్గొన్నారు.

అంజమ్మ మృతికి సంతాపం

పట్టణంలోని చీమల గడ్డ ప్రాంతానికి చెందిన గద్దపాటి అంజమ్మ మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

సెమిస్టర్ పరీక్షలను పర్యవేక్షించిన ఉపకులపతి



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సోమవారం పీజీ మూడో సెమిస్టర్ పరీక్షలను ఉపకులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్. సి ఓ ఈ డా ఉపేందర్ రెడ్డి తో కలిసి ఆర్ట్స్ కళాశాల బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల సైన్స్ కళాశాల సెంటర్లను సందర్శించి పరీక్ష విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సి ఓ ఈ సూపరింటెండెంట్‌లకు పరీక్ష నిర్వహణపై పలు సూచనలు చేశారు.

కుప్పలుగా పేరుకుపోయిన చెత్త



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నిత్యం వందల మంది విద్యార్థులు గ్రామ ప్రజలు తిరిగే నార్కట్‌పల్లి జెడ్పీహెచ్ఎస్ పరిధిలో గత నెల రోజుల నుండి గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తీసుకెళ్లకపోవడంతో చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. దీంతో కుక్కలు, పందులు, ఈగలు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి వెంటనే చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

దళితుడిని పూజారీ చేశాడనే అక్కసుతోనే..

రంగరాజన్‌పై మతోన్మాద మూకదాడి


- చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకునిపై మతోన్మాదుల దాడి ఖండన
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ -క్లాక్ టవర్

చిలుకూరి బాలాజీ టెంపుల్ ప్రధాన అర్చకుడు రంగరాజన్ ఓ దళితుడిని పూజారిని చేసి తన భుజాలపై ఎత్తుకొని కుల వివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకు ఆయనపై మతోన్మాదులు మూకదాడిని కేవీపీఎస్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. సోమవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కుల వ్యవస్థను రక్షించడానికి రామ రాజ్య స్థాపన అనే మతోన్మాద సంస్థను స్థాపించిన వీర రాఘవ రెడ్డి అనే మతోన్మాది చిలుకూరు టెంపుల్ ప్రధానార్చకుడు రంగరాజన్ పై ఇంటి పై దౌర్జన్యం చేయడమే కాకుండా పరుష పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రామరాజ్య స్థాపన అనే సంస్థ ముసుగులో శుక్రవారం రంగరాజన్ ఇంటిపై మూక దాడికి పాల్పడ్డాడని ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలన్నారు. రంగరాజన్ గతంలో ఓ దళితుడిని ఎత్తుకొని ఆధ్యాత్మిక గురువుగా తీర్చిదిద్ది అదే దేవాలయం లో అర్చకుడిగా నియమించాడని గుర్తు చేశారు. దళితుడిని దేవాలయాలుకి రప్పించడమే కాకుండా ఎత్తుకొని తిరిగి అర్చకుడిగా మారుస్తావా అంటూ గతంలోనే వారు ఆగ్రహానికి గురయ్యారని ప్రస్తుతం రామ రాజ్య స్థాపనలో దేశం కోసం ధర్మం కోసం అని చెబుతూ దాడికి పాల్పడ్డారని చెప్పారు. వీహెచ్పీ ఆర్ఎస్ఎస్ సంస్థలలో గతంలో పనిచేయటమే కాకుండా అన్నమయ్య కీర్తనలు వ్యాఖ్యానించేటువంటి వక్తగా ఉన్న వీర రాఘవరెడ్డి పకడ్బందీగా రంగరాజన్ పై మూక దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. రంగరాజన్ కుటుంబం పై దాడి చేస్తున్నప్పుడు తన కుమారుడు అడ్డురావడంతో తనపై కూడా దాడి పాల్పడ్డారని పేర్కొన్నారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో రంగరాజన్ నా పై దాడి జరిగిందని ఫిర్యాదు చేసిన మేరకైనా ఆ దాడికి పాల్పడ్డ ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు

క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాలి

- ఎమ్మెల్యే మందుల సామేలు



నవతెలంగాణ-తిరుమలగిరి

క్రమశిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం నాగారం మండలం ఫనిగిరి గ్రామంలోని మేరీ మదర్ ఆఫ్ హోప్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ 23వ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ రోజ్ మేరీ మరియు ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులు విద్యతోపాటు సాంకేతిక నైపుణ్యం లోను ముందుండాలని అన్నారు. ఈ ప్రాంతంలో మేరీ మదర్ పాఠశాలకు ప్రత్యేక స్థానం ఉందని విద్యార్థులు చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో విద్యారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడ్జెట్లో 7శాతం నిధులను కేటాయించారని చెప్పారు. రానున్న రోజుల్లో రాష్ట్రం విద్యారంగంలో మరింత బలోపేతం అవుతుందని అన్నారు. త్వరలో నియోజకవర్గం లో ఇంటర్నేషనల్ స్కూల్ రాబోతుందని తెలిపారు.ఏళ్ళ కాలం నాటి కల తిరుమలగిరి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలను తీసుకురావడం జరిగిందని, విద్యార్థులు పదో తరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించి జూనియర్ కళాశాలలో ప్రవేశం పొందాలని అన్నారు. అనంతరం పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు నాయకులు సుంకర జనార్ధన్, శాగంటి రాములు, పానుగంటి నర్సిరెడ్డి, గుంటకండ్ల అశోక్ రెడ్డి, కసిరెడ్డి రామిరెడ్డి, ఆలకుంట్ల బాలకృష్ణ, తదితర కాంగ్రెస్ నాయకులు మరియు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిన సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-నాగారం

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా సోమవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నాకు మండలంలోని సీపీఐ(ఎం) నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర బడ్జెట్ పేద, కార్మిక, కర్షక శక్తులను నిరాశకు గురిచేసిందన్నారు. మహాధర్నాకు తరలివెళ్లిన వారిలో సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, మండల కార్యదర్శులు వజ్జశ్రీనివాస్, దేవరకొండ యాదగిరి, గూడపురి వెంకటేశ్వర్లు, పోలుదాసు వెంకన్న తదితరులు ఉన్నారు.